

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 152 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 29, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









# ప్రభుత్వాలు పరిపాలన 'లోపం'

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**


తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాల పాలన ప్రజా వ్యతిరేక విధానాలకు అనుకూలంగా కొనసాగుతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు గత ప్రభుత్వం నిర్మించిన ధరణి చట్టాన్ని నేటి వరకు కొనసాగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా భయంకరమైన భూకబ్జాలకు పాల్పడుతున్నారని రాష్ట్రంలోనే 119 నియోజకవర్గాలలోఎక్కడ చూసినా భూకబ్జాలు పెరిగిపోయాయన్నారు. భూభారతి చట్టం అమల్లోకి తెస్తున్నామని కాలం గడుపుతూ విపరీతమైన భూకబ్జాలకు పెట్టింది పేరుగా తెలంగాణ రాష్ట్రాన్ని తయారు చేశారన్నారు.రైతు భరోసా ఇంచుమించు రైతుబంధు లాంటిదేనని ఆంక్షలు లేని విధంగా సాగుబడి వ్యవసాయ భూమికి రైతు భరోసా చెల్లిస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడమే కాకుండా దాన్ని అమలుపరుస్తున్నట్లు రెవెన్యూ చట్టాలు విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజాస్వామ్యాన్ని అణిచివేయడమే కాకుండా సామాన్య ప్రజల జీవన మనుగడ మీద తీరని దెబ్బకొడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమీ ప్రభుత్వం అబద్దాలకు కేంద్ర బిందువుగా మారి రాష్ట్ర ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేయుచు చిత్రవధకు గురి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు హయాంలో అభివృద్ధి మాటేమో గాని ఆంధ్రప్రదేశ్ ప్రజలు అరిగోస పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం గెలిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది అని భావించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీని ఓడించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే గెలిపించుకున్న ప్రజలకు మండుటెండలో చుక్కలు చూపిస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో పత్రికా మీడియా రంగాల్లో కూటమి ప్రభుత్వంపై గొప్పలు చెప్పించుకుంటూ పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజలకు ఉపయోగకరమైన పాలన కొనసాగించింది



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- మిగతా 6లో..



## కస్తూరిరంగన్‌కు ప్రధాని మోడీ నివాళి

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. ఆయనకు మోడీ నివాళులు అర్పించారు. ఆదివారం ప్రధాని మోడీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో మాట్లాడుతూ, దేశం ఒక గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర, విద్యా రంగాలకు, ముఖ్యంగా భారత అంతరిక్ష కార్యక్రమాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో కస్తూరిరంగన్ చేసిన విశేష కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని చెప్పారు. ఆయన నాయకత్వంలో ఇస్రోకు నూతన గుర్తింపు లభించిందని, ఆయన మార్గదర్శకత్వంలో పురోగమించిన అంతరిక్ష కార్యక్రమం దేశానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును తెచ్చిపెట్టిందని మోడీ కొనియాడారు, ప్రస్తుతం భారత్ వినియోగిస్తున్న అనేక ఉపగ్రహాలు కస్తూరిరంగన్ పర్యవేక్షణలోనే ప్రయోగించిన విషయాన్ని మోడీ గుర్తు చేసుకున్నారు. నూతన విద్యా విధానం (ఎన్‌ఇపి) రూపకల్పనలో డాక్టర్ కస్తూరిరంగన్ కీలక పాత్ర పోషించారని ప్రధాని తెలియజేశారు. 21వ శతాబ్దానికి అనుగుణంగా భవిష్యత్ దృక్పథంతో కూడిన విద్యా వ్యవస్థ ఆవిష్కరణకు ఆయన ఎంతో దోహదం చేశారని మోడీ చెప్పారు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన, ఆవిష్కరణలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మోడీ అన్నారు. దేశ నిర్మాణం కోసం కస్తూరిరంగన్ అందించిన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని అంటూ ప్రధాని ఆయనకు వినమ్ర నివాళులు అర్పించారు. అంతకు ముందు శుక్రవారం కూడా ప్రధాని మోడీ 'ఎక్స్' వేదికగా కస్తూరిరంగన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, దేశ శాస్త్ర, విద్యా రంగ ప్రస్థానంలో ఆయన ఒక శిఖర సమానులు అని అభివర్ణించిన విషయం విదితమే.

## ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వైకాపా : నిమ్మల

**ఏలూరు,ఏప్రిల్28(జై భీమ్ న్యూస్):**

ఏపీలో ఐదేళ్లపాటు వ్యవసాయ రంగాన్ని మూతవేసిన వైసీపీ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సోమవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, వెంకటాపురం గ్రామాల్లో కాలవగట్లను రహదారులుగా మార్చే పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌కు, ఆ పార్టీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల రహదారుల కోసం ఒక్క తట్ట కంకర వేయలేదని మండిపడ్డారు. కాల్వల్లో ఒక తట్ట పూడిక మట్టి తీసింది లేదని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రానికి వైసీపీ అవసరం లేదని.. ఆ పార్టీకి ఓట్లు- అడిగి అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు చేశారు.





## నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం

బిఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

మ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత


నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి

జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

2

## ముంబయి ఇడి భవనంలో ఘోర అగ్ని ప్రమాదం

దక్షిణ ముంబయిలో ఆదివారం తెల్లవారు జామున ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కార్యాలయ భవనంలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించిందని, అయితే, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం ఏమీ జరగలేదని అధికారులు వెల్లడించారు. బల్లార్డ్ ఎస్టేట్ ప్రాంతంలోని కైజర్ ఇ హింద్ భవనంలో ఆదివారం తెల్లవారు జామును సుమారు 2.31 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. ఇడి కార్యాలయం ఉన్న ఐదు అంతస్తుల భవనంలోని నాలుగవ అంతస్తులో మొదలైన మంటలు గంటలపాలు ప్రజ్వరిల్లాయని, వాటిని చివరకు అదుపు చేశారని అధికారులు వివరించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు లేచాయని, ఫర్నిచర్, కప్‌బోర్డులు, విద్యుత్ సాధనాలు ధ్వంసం అయ్యాయని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. పోలీస్ బృందాలు ఆ ప్రదేశంలో ఉన్నట్లు, పంచనామా నిర్వహిస్తున్నట్లు, మరింత దర్యాప్తు సాగుతున్నట్లు ఆయన తెలియజేశారు. కాగా, తెల్లవారు జామున సుమారు 4.17 గంటలకు ముంబయి ఫైర్ బ్రిగేడ్ అగ్ని ప్రమాదాన్ని లెవెల్ 3కి పెంచింది. దానిని ఘోర అగ్ని ప్రమాదంగా పరిగణిస్తారు. మంటల నియంత్రణకు ఎనిమిది ఫైరింజన్లు, ఆరు జెట్టీలు, వాటర్ ట్యాంకర్లు, ఇతర పరికరాలను నియోగించినట్లు ఫైర్ బ్రిగేడ్ అధికారి ఒకరు తెలిపారు. కార్యాలయం లోపల పలు పత్రాలు, పరికరాలు ధ్వంసమైనట్లుగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.





జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సామాన్యుడి ఆయుధంగా Jai Bheem

# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

**అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం**
**బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు**
**మ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత**
**నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి**
**జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు**

హైదరాబాద్,ఏప్రిల్28(జై భీమ్ న్యూస్):

తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. 'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.



# లెబనాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

బీరుట్ : ఇజ్రాయిల్ దళాలు మరోసారి లెబనాన్‌పై విరుచుకుపడ్డాయి. ఆదివారం బీరుట్ దక్షిణశివారు ప్రాంతాలపై ఇజ్రాయిల్ జెట్‌లు బాంబుల వర్షం కురిపించాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంపై ఇజ్రాయిల్ చేసిన మూడవ దాడి ఇది. ఆదివారం తెల్లవారుజామున దక్షిణ లెబనీస్ గ్రామమైన హల్టాలో జరిగిన డ్రోన్ దాడిలో ఒక వ్యక్తి మరణించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. అయితే హిజ్బుల్లా సభ్యుడు లక్ష్యంగా దాడులు జరిపామని, అతను మరణించాడని ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. దాడి అనంతరం ఆ ప్రాంతమంతటా భారీ ఎత్తున పొగ కమ్ముకుంది. రెండు భవనాల మధ్య ఉన్న లోహపు గుడారం వంటి నిర్మాణంపై మూడు బాంబులు పడినట్లు స్థానిక మీడియా జర్నలిస్ట్ వెల్లడించారు. పూర్తిగా దగ్ధమైన రెండు ట్రక్కుల ఫోటోలు సోషల్‌మీడియాలో కనిపిస్తున్నాయి. ప్రాణనష్టంపై నివేదికలు విడుదల కావాల్సి వుంది. ఉగ్రవాద సంస్థ హిజ్బుల్లాకి చెందిన జిపిఎస్‌తో కూడిన క్షిపణుల నిల్వలపై దాడులు చేసిసనట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. అటువంటి పరికరాలను నిల్వ చేయడం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దాడికి గంట ముందు ఇజ్రాయిల్ హెచ్చరికను జారీ చేసింది. హదత్ ప్రాంతంలోని హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. నివాసితులు ఆప్రాంతం నుండి దాదాపు 300 మీటర్ల దూరం తరలి వెళ్లాలని హెచ్చరించింది. బీరుట్‌పై దాడికి ముందు అల్-జామస్ పరిసరాల సమీపంలోని కొన్ని ప్రాంతాల్లో యుద్ధవిమానాల సైరన్‌లు వినిపించాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. స్థానికులను హెచ్చరించేందుకు గాల్లోకి కాల్పులు కూడా జరిగాయని అన్నారు. పలు కుటుంబాలు ప్రాణ భయంతో పరుగులు తీశారని అన్నారు. ఇజ్రాయిల్ దాడిని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ ఖండించారు. కాల్పుల విరమణకు హామీ ఇచ్చిన అమెరికా, ఫ్రాన్స్‌లు ఈ దాడికి సమాధానమివ్వాలని అన్నారు. దాడులను నిలిపివేయాల్సిందిగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.



# పిఒకెలో ఆకస్మిక భారీ వరదలు

పాక్ ఆక్రమిత కశ్మీర్(పిఒకె)లో రెండు రోజులుగా ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. దీనితో ఇక్కడి జనం అతలాకుతలం అవుతున్నది. జీలం నది జలాలను భారతదేశం తన భూభాగంలోకి విడుదల చేయడంతో ఈ వరదల ముప్పు తలెత్తిందని పాకిస్థాన్ అధికారిక నిరసన వ్యక్తం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దౌత్యయుద్ధానికి తోడుగా ఇప్పుడు నదీజలాల వివాదం రగులుకుంది. పిఒకెలోని హట్టియన్ బాలాలో ఇప్పుడు జల అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. స్థానికులలో భయాందోళనలు నెలకొన్నాయి. దూర ప్రాంతాలకు తరలివెళ్లేందుకు వారు సిద్ధం అయ్యారు. భారతదేశం ప్రతీకార ధోరణితోనే జీలం నది నీళ్లను శనివారం వదిలిపెట్టిందని పాకిస్థాన్ ఆరోపించింది. ముందుగా సంబంధిత అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. దీనితో వరదల ముప్పు తలెత్తిందని తెలిపారు. పిఒకెలోని ప్రధాన నగరం ముజఫరాబాద్ పరిసర ప్రాంతాలలో నీటి మట్టం విపరీతంగా పెరిగింది. కాలువలు గట్టు తెంచుకుని ఉరుకుతున్నాయి. దీనితో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని అక్కడి వారు తెలిపారు. పలుప్రాంతాలలో వాటర్ ఎమర్జెన్సీ విధించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశాలు వెలువరించారు. జీలం నది ఒడ్డునే ఉన్న హట్టియన్ ప్రాంతంలో పరిస్థితి దిగజారుతోంది. స్థానికులను అక్కడి మసీదుల మైక్‌ల ద్వారా హెచ్చరిస్తున్నారు. ఎతైన ప్రాంతాలకు వెళ్లి తలదాచుకోవాలని కోరుతున్నారు, దీనితో నది వెంబడి జనం ఉరుకులు పరుగులు , గందరగోళం నెలకొంది.కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ వద్దకు చేరిన నీరు ఉధృత రూపంలో పిఒకెలోని ఛకోటి ప్రాంతాన్ని చుట్టుముట్టింది. తమ దేశంపై భారతదేశం అప్రకటిత జల యుద్ధానికి దిగిందని అక్కడి వారు వాపోతున్నారు. ఇది పూర్తిగా అంతర్జాతీయ కట్టుబాట్లకు విరుద్ధం. కుదుర్చుకున్న నదీ జలాల ఒప్పందాలను తీసి గట్టున పెట్టడమే అని విమర్శించారు.

# పహల్గాం కేసు ఎన్ఐఎకు.. విచారణ ముమ్మరం చేసిన

న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఇ టీవల జరిగిన ఘోర ఉగ్ర దాడి కేసు దర్యాప్తు బా ధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) స్వీకరించింది. ఈ దాడిలో ఒక నేపాల్ జాతీయునితో సహా మొత్తం 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. కేంద్ర హెూమ్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఈ కేసును ఎన్ఐఎకి బదలీ చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఇప్పటి వరకు ఈ కేసు దర్యాప్తును జమ్మూ కాశ్మీర్ పోలీసులు పర్యవేక్షించారు. అయితే, ఘటన తీవ్రత దృ ష్టా కేంద్ర ప్రభుత్వం దీనిని ఎన్ఐఎకి అప్పగించాలని నిర్ణయించింది. ఎన్ఐఎకి కేసు అప్పగించడం తో జమ్మూ కశ్మీర్‌లో అధికారికంగా దర్యాప్తు సం స్థ పహల్‌గామ్ ఘటనపై కేసు నమోదు చేసింది. దాడి జరిగిన మరునాడు ఈ నెల 23 నుంచే ఎన్ఐఎ బృందాలు పహల్‌గామ్‌లోని ఘటన స్థలంలో మోహరించాయి. ఐజి, డిఐజి, ఎస్‌పి స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఈ బృందాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. సుందర పర్యాటక ప్రదేశం బైసరన్ లోయలో ఈ నెల 22న ఈ భయానక దా డిని ప్రత్యక్షంగా చూసిన సాక్షులను ఎన్ఐఎ అధికారులు క్షుణ్ణంగా విచారిస్తున్నారు. సంఘటన జ రిగిన తీరును, ఉగ్రవాదుల కదలికలను కూలంకషంగా అడిగి తెలుసుకుంటున్నారు. ఉగ్రవాదులు ఘటన స్థలానికి ఎలా చేరుకున్నారు, దాడి తరువా త ఎలా తప్పించుకున్నారు అనే కోణంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఎన్ఐఎ బృందాలు నిశితం గా పరిశీలిస్తున్నాయి. ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో ఘటన స్థలంలో లభించే చిన్న ఆధారాన్నీ జాగ్రత్తగా సేకరిస్తున్నారు. ఈ దాడికి పాల్పడిన ఉ గ్రవాదులను పట్టుకునేందుకు భద్రత బలగాలు ఇ ప్పటికే కాశ్మీర్ లోయలో గాలింపు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా గతం లో ప్రకటించిన పది మంది ఉగ్రవాదులకు చెందిన ఇళ్లను అధికారులు కూల్చివేశారు.



# సజీవ సాక్ష్యాలు..

**మైదం చంద్రశేఖర్ చిత్రాలు**

"చంద్ర" పేరుతో దేశ విదేశాలలో పేరెన్నిక గన్న అపురూప చిత్రకారుడు, శిల్పి, కార్టూనిస్టు మైదం చంద్రశేఖర్. కళ్లకు కనిపించిన, కళ్ల ముందు కదలాడిన ఊహలకు జీవం పోసి, గీసే గీతలతో అద్భుత సృష్టి చేయడానికి అనర్హమైనది ఏదీ లేదని నిరూపించిన ప్రతిభాశాలి చంద్ర. చంద్ర 1946, ఆగష్టు 25వ తేదీన వరంగల్ జిల్లా, నర్సింహులపేట మండలం, పెద్దముప్పారం గ్రామంలో సోమలక్ష్మి, రంగయ్య దంపతులకు జన్మించారు. 1955లో హైదరాబాద్ లోని సుల్తాన్ బజార్ పాఠశాలలో మెట్రిక్ వరకు చదివారు. సైఫాబాద్ సైన్స్ కళాశాలలో పి.యు.సి (ప్రీ యూనివర్శిటీ కోర్స్) పూర్తి చేశారు. తర్వాత ఫైన్ ఆర్ట్స్‌లో పట్టభద్రులు అయినారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో ఆర్టిస్ట్ కమ్ డిజైనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. బాపు తర్వాత ఆ స్థాయిలో విరివిగా వార, మాస పత్రికలకు బొమ్మలు గీసిన ఖ్యాతి చంద్రకే దక్కుతుంది. ఒకనాడు ఏ ఇంట చూసినా సాహిత్య గ్రంథాలు, నవలలు, కథల పుస్తకాలు దర్శనం ఇవ్వగా, అనంతర కాల గమనంలో పత్రికలు ప్రజలకు చేరువై, చదువరుల నిత్య జీవితాలలో మమేకం కావడంతో వాటిలో తాను బొమ్మలు వేయడంలో సాధనచేసి, భావాత్మకమైన రేఖాచిత్ర కళలో తన దైన ప్రత్యేక ముద్రవేశారు. చంద్ర. తొలిరోజుల్లో బాపు అడుగుజాడల్లో నడిచిన చంద్ర ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన కొన్ని వేల కథలకు చిత్రాలను సమకూర్చారు. ఎన్నో పుస్తకాలకు ముఖచిత్రాల రూప కల్పన చేశారు. వేలకొద్దీ కార్టూనులు గీశారు. చిత్రకళ మీద వ్యాసాలు, సమీక్షలు, కవితలు... అలాగే చంద్ర దాదాపు 150 కి పైగా కథలు రాసి, వివిధ పత్రికలలో ప్రచురించారు. ఆయన మొదటి కార్టూను 1959లో ఆంధ్రపత్రికలో, మొదటి కథ 1961లో ఆంధ్రప్రభలో అచ్చయ్యాయి. ఇతడు జ్యోతి, యువ మాసపత్రికలలో ఆర్టిస్టుగా పనిచేశారు. స్వాతి మాసపత్రిక, మయూరి వారపత్రిక, పుస్తక ప్రపంచం మాసపత్రికలలో సంపాదక వర్గంలో పనిచేశారు. 1970 నుండి 1976 వరకు విప్లవ రచయితల సంఘంలో సభ్యుడుగా ఉన్నారు. విరసం కళాకారుడిగా ఎమర్జెన్సీ సమయంలో జైలుశిక్షను అనుభవించారు. ఇరవై సినిమాలకు, ఆరు డాక్యుమెంటరీ చిత్రాలకు కళాదర్శకుడిగా పనిచేశారు. రెండు డాక్యుమెంటరీ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇంద్రధనుస్సు, వెన్నెలవేట మొదలైన టి.వి.సీరియల్స్‌కు దర్శకత్వం వహించారు. చంద్ర వేసిన బొమ్మలు పాత్రలనే కాక ఆ పాత్రల లోతుల్లోని మానసిక ఆనందాల్ని, అంతరంగాల అల్లకల్లోలాల్ని, సంఘర్షణల్నీ చెబుతాయి. కను చూపుల ద్వారా గ్రహించిన దృశ్యాలను, మానస రూపాలను, చేతి మునివేళ్లతో అలవోకగా కుంచెతో జాలు వారించి, సజీవాలుగా, అగణిత రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలను చిత్రీకరించి, అజరామరాలుగా చంద్ర తీర్చి దిద్దారు. కళా ప్రేమికుల మనో ఫలకాలపై చెరిగిపోని జ్ఞాపకాలుగా మిగిల్చారు. నాలుగు దశాబ్దాల పాటు నలుపు తెలుపులో ఇలస్ట్రేషన్స్, రంగుల్లో బొమ్మలు, కార్టూన్లు, పెయింటింగ్స్, గ్రీటింగ్ కార్డులు, లోగోలు గీసిన చంద్రకు దేశ విదేశాలలో ఉన్న అభిమానులకు లెక్కే లేదు. వేల సంఖ్యలో నవలలకు కవర్ పేజీలు వేశారు. దశాబ్దాల పాటు వార ప్రతికలకు పండగ ప్రత్యేక సంచికల్లో కవర్ పేజీలు గీశారు. ఓపెన్ యూనివర్శిటీలో ఆయన పాఠాలు కూడా చెప్పారు.ప్రముఖ డైరెక్టర్ బి. నరసింగ రావుతో ఉన్న అనుబంధంతో ఆయన చిత్రాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేయడమే కాకుండా కొన్ని సినిమాలలో నటించారు. మరికొన్ని చిత్రాలలో అతిథి పాత్రలు సైతం పోషించిన చంద్ర, టీవీ సీరియల్స్ ను డైరెక్ట్ చేశారు. గత కొంతకాలంగా చంద్ర నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ, తాజాగా కరోనా బారిన కూడా పడ్డారు. మదర్ థెరిసా రీహాబిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతూ గత సంవత్సరం ఏప్రిల్ 29న రాత్రి మృతి చెందారు.

# దేవతలకు రూపాలిచ్చిన కళాతపస్వి రవివర్మ

"రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు - జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. భారతావనిలోని కేరళలో తిరువనంత పురానికి 25 మైళ్ల దూరంలోని కిలమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంబుతాట్టి, నీలకంఠం భట్ట దంపతులకు 1848 ఏప్రిల్ 29న రవివర్మ జన్మించారు. చిన్నతనంలోనే ఈయన చూపిన ప్రతిభ వల్ల, ట్రావెన్కోర్ మహారాజా అయిల్యం తిరునాళ్ చేరదీసి, ప్రోత్సహించారు. అక్కడి ఆస్థాన చిత్రకారుడైన, శ్రీ రామ స్వామి నాయుడు వద్ద శిష్యరికం చేశాడు. చిత్రకళను బ్రిటిష్ దేశస్థుడైన, థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నారు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవి వర్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. అవి భారతీయ చిత్రకళా శైలికి ఎంతో భిన్నంగా కనిపించాయి. 1873 వియన్నా చిత్ర ప్రదర్శనలో, మొదటి బహుమతి పొందిన తర్వాత రవి వర్మ వెలుగులోకి వచ్చారు. ఆయన తన చిత్రాలను, దక్షిణభారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతం లోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ తరుచుగా తన శైలిలో ప్రదర్శ నాత్మకంగాను, చాందసంగాను ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నా, ఆయన పనితనం భారతదేశంలో ప్రశంసా పాత్రమై, కీర్తి గడించింది. 1894లో లితో గ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన రాళ్లు, సాంకేతిక నిపుణులను, జర్మనీ నుండి ఆయన తెప్పించారు. దేశంలోనే మొదటిసారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, భయంకరమైన ప్లేగు వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించక పోవడం వల్ల 4 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్ర లోని కొండా కోనల నడుమ ఉన్న, మలవాలి అనే గ్రామాన్ని పెంచుకున్నారు. పక్కనే తన నివాసాన్ని కూడా ఏర్పరచుకున్నారు. రవి వర్మ మరణించడానికి రెండేళ్ళ ముందు, తాను నెలకొల్పిన ప్రెస్ ను, తన స్నేహితుడైన ఒక జర్మన్ సాంకేతిక నిపుణునికి విక్రయించారు. దాంతోపాటు 100 చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చివేసారు. అయితే 1972లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా, ప్రెస్ కు భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను రాళ్ళను, ప్రెస్ చుట్టూ నివసించే వారికి పంచి పెట్టారు. ఆ తర్వాత ముంబై-పూణే ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే భద్ర పరచ గలిగాయి. శ్రీకృష్ణ రాయబారము, రావణ జటాయు వధ, ఇంద్రజిత్ విజయము, శకుంతల, సుభ ద్రార్జునులు, దమయంతికి హంస సంవాదము, శంతనుడు మత్స్యగంధి, ప్రేమలేఖ వ్రాస్తున్న శకుంతల, కణ్వుని ఆశ్రమములో రుషి కన్యగా శకుంతల, ఇంద్రజిత్ విజయము, లేడీ విత్ ఫ్రూట్స్, హార్ట్ బ్రోకెన్, పల్లెపడుచు, భిక్షకుల కుటుంబము గుడి వద్ద దానాలు స్త్రీ లాంటి అపురూప చిత్రాలు రాజా రవివర్మ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

# సంపాదకీయం


## మేధో సంపత్తితోనే ఆర్థిక ప్రగతి

మేధో సంపత్తి హక్కులు (ఐపిఆర్) అనేది ఆవిష్కరణలు, సాహిత్యం, కళాత్మక రచనలు, వాణిజ్యంలో ఉపయోగించే చిహ్నాలు వంటి సృష్టిని రక్షించే చట్టపరమైన హక్కులు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిష్కరణ- ఆధారిత వృద్ధివైపు మారుతున్నందున మేధో సంపత్తి హక్కులు గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన దృష్టిని ఆకర్షించాయి. ఈ హక్కులు ఆవిష్కర్తలు తమ పనిని ఎలా ఉపయోగించాలో నియంత్రించడానికి ప్రయోజనం పొందడానికి సహాయం చేస్తాయి. ఈ హక్కుల ప్రధాన రకాల్లో పేటెంట్లు, కాపీరైట్‌లు, ట్రేడ్‌మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు, పారిశ్రామిక డిజైన్‌లు, భౌగోళిక సూచనలు ఉన్నాయి. ఈ హక్కులు సృష్టికర్తలకు ఒక నిర్దిష్ట కాలానికి వారి సృష్టిపై ప్రత్యేక నియంత్రణను ఇస్తాయి. ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవాన్ని ఏటా ఏప్రిల్ 26న 'పేటెంట్లు, కాపీరైట్, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్‌లు రోజువారీ జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. 2000లో ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (డబ్లుఐపిఒ) ఏప్రిల్ 26ని ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవంగా ఎంపిక చేసింది. ఈ 2025 సంవత్సర వేడుక మేధో సంపత్తి, సంగీతంపై దృష్టిపెడుతుంది. సంగీత పరిశ్రమలో హక్కులు, ఆవిష్కరణ విధానాలు సృష్టికర్తలు, వ్యవస్థాపకులు సంగీత పరిశ్రమకు తాజా ఆలోచనలను తీసుకురావడానికి, పాటల రచయితలు, స్వరకర్తలు, ప్రదర్శకుల పనిని రక్షించడానికి ఎలా శక్తినిస్తాయో అన్వేషించడం లక్ష్యంగా ఉన్నాయి. మేధో సంపత్తి వ్యక్తులు, వ్యాపారాలు సమాజానికి చట్టపరమైన రక్షణ, పోటీప్రయోజనం, ఆదాయ అవకాశాలు, పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణ, సృజనాత్మకతను ప్రోత్సహించడం, ఆర్థిక వృద్ధి, ప్రపంచ గుర్తింపు, విస్తరణ, వ్యక్తిగత గుర్తింపు మొదలైన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అంతర్జాతీయ మేధో సంపత్తి సూచికలో, యునైటెడ్ స్టేట్స్ 95.48% స్కోరుతో సూచికలో ముందుంది, తరువాత యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వాటి ఆర్థిక, విద్య, సాంకేతిక ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కొన్ని ముఖ్యకారణాల వల్ల ఎక్కువ మేధో సంపత్తి హక్కులను పొందడంలో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వారి సంపత్తి హక్కుల (ఐపి) ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రపంచ మేధో సంపత్తి హక్కుల సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ వాణిజ్య మేధోసంపత్తి హక్కులు (టిఆర్‌ఐపిఎస్) ఒప్పందం ద్వారా ప్రపంచ మేధో సంపత్తి నియమాలపై విధాన ప్రభావంతోపాటు బలమైన పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డి) పెట్టుబడి, అధునాతన విద్య, ఆవిష్కరణ వ్యవస్థలు, బలమైన చట్టపరమైన %ఉ% మేధోసంపత్తి మౌలిక సదుపాయాలు, జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థ, వనరులు ప్రపంచ వ్యాపార వ్యూహం ఉన్నాయి. భారతదేశం పనితీరును చూసినప్పుడు, భారతదేశం 38.64% స్కోరుతో 42వ స్థానంలో స్థిరంగా ఉంది. ఇది స్థిరమైన మేధో సంపత్తి చట్రాన్ని సూచిస్తుంది. 64,480 దరఖాస్తులతో భారతదేశం పేటెంట్ దాఖలులో ప్రపంచవ్యాప్తంగా 6వ స్థానంలో ఉంది. ట్రేడ్‌మార్క్ దాఖలులో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానంలో ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే 6.1% పెరుగుదల. ఇది భారతదేశం బ్రాండ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో, భారత పేటెంట్ కార్యాలయం 1 లక్షకు పైగా పేటెంట్లను మంజూరు చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే గణనీయమైన పెరుగుదల. ఇప్పటికీ భారతదేశంలో మేధో సంపత్తి హక్కులు చారిత్రాత్మకంగా ఆర్థిక, చట్టపరమైన, విద్య, సాంస్కృతిక కారణాల వల్ల అభివృద్ధి చెందిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిలో సాపేక్షంగా తక్కువ శాతాన్ని పరిశోధన, అభివృద్ధిలో 0.7% పెట్టుబడిపెడుతుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 2-3%. భారతదేశంలో అగ్రశ్రేణి సంస్థలు (ఐఐటిలు, ఐఐఎస్‌సి వంటివి) ఉన్నప్పటికీ, ఆవిష్కరణ మేధోసంపత్తి హక్కుల అవగాహన కోసం మొత్తం పర్యావరణ వ్యవస్థ అసమానంగా ఉంది. భారతదేశంలో మేధో సంపత్తి హక్కుల దాఖలు అమలు ప్రక్రియ సంక్లిష్టంగా, తక్కువ వనరులతో కూడుకున్నది. పేటెంట్ ఆమోదాల కోసం ఎక్కువసేపు వేచిఉండటం బలహీనమైన అమలు మేధో సంపత్తి హక్కుల దాఖలు చేయడానికి ప్రేరణను తగ్గిస్తుంది. మేధో సంపత్తి హక్కుల నమోదు ముఖ్యంగా పేటెంట్లు అంతర్జాతీయ దాఖలు ఖరీదైనది. విద్యార్థులు, నిపుణులలో కూడా మేధో సంపత్తి హక్కుల విలువ గురించి అవగాహన లేకపోవడం ఒక లోపమే. భారతదేశ ఆర్థిక వ్యవస్థ హైటెక్ ఉత్పత్తి ఆవిష్కరణల కంటే సేవల ద్వారా (ఐటి, అవుట్‌సోర్సింగ్ కన్సల్టింగ్ వంటివి) ఎక్కువగా నడపబడుతోంది. భారతదేశం దాని మేధో సంపత్తి విధానాలపై అంతర్జాతీయంగా, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల నుండి విమర్శలను ఎదుర్కొంది. దేశంలో మేధోసంపత్తి పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 2016లో అన్ని మేధో సంపత్తి హక్కులలను ఒకే దార్శనిక పత్రంలోకి చేర్చి, మేధోసంపత్తి హక్కుల చట్టాల అమలు, పర్యవేక్షణ సమీక్ష కోసం ఒక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. స్టార్టప్‌లు తమ పేటెంట్, డిజైన్ లేదా ట్రేడ్‌మార్క్ అప్లికేషన్‌లను దాఖలు చేయడానికి, ప్రాసెస్ చేయడానికి 2016లో స్టార్టప్‌ల మేధో సంపత్తి రక్షణ పథకం (ఎస్‌ఐపిపి) వంటి కొన్ని కీలక చర్యలు ప్రారంభించబడ్డాయి.నేషనల్ లా యూనివర్సిటీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు సహా 38 విశ్వవిద్యాలయాలలో మేధో సంపత్తి హక్కుల అధ్యయనం, విద్య, పరిశోధన, అవగాహనను ప్రోత్సహించడానికి డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) ఉన్నత విద్యా సంస్థలలో ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్‌లను నియమించింది. మేధోసంపత్తి హక్కుల రిజిస్ట్రేషన్/గ్రాంట్ ప్రక్రియలపై వినియోగదారులకు తక్షణ మద్దతు మార్గదర్శకత్వం అందించడానికి మేధోసంపత్తి హక్కుల సారథి చాట్‌బాట్ రూపొందించబడింది. భారతదేశంలో ప్రభావవంతమైన మేధో సంపత్తి హక్కుల అమలును గుర్తించడానికి ప్రోత్సహించడానికి 13 విభాగాలలో జాతీయ మేధో సంపత్తి అవార్డులను ఏటా ప్రదానం చేస్తారు. పేటెంట్ సముపార్జనను సులభతరం చేయడానికి పేటెంట్స్ (సవరణ) నియమాలు, 2024 ను నోటిఫై చేశారు. మేధో సంపత్తి హక్కుల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి, స్టార్టప్‌లు తమ ఐపీని రక్షించుకోవడానికి ప్రోత్సహించడానికి ఫీజు రాయితీలు ఇవ్వబడ్డాయి. స్టార్టప్‌లు, చిన్న సంస్థలకు పేటెంట్లలో 80% వరకు, ట్రేడ్‌మార్క్‌లలో 50%, డిజైన్లలో 75% వరకు ఫీజు రాయితీ ఇవ్వబడుతోంది. మేధో సంపత్తి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి, దీర్ఘకాలిక వ్యూహంతో మరిన్ని మేధో సంపత్తి హక్కులని సాధించాలి.



# సాగునీటి వివక్షతపై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు


వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయం పై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయం పై ఎలుగెత్తి చాటారు. నీటి పారుదల శాఖలో వివిధ పదవులలో, హోదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపు లపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్ను దన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. "జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహాను భావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939-2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలిసారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవరావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్



పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధిలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరిం గులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజీనీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజ నీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్స రాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహించడం తో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగా హన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబ రులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించ బడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు. 2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారత దేశం) ఆయనను "లీడింగ్ ఇంజ నీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీతను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాల న్నింటినీ కలిపి.. 'నీళ్లు-నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళ నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యు డిగా, సెంట్రల్ వాటర్ కమి షన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీశం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంతకాలం అనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగ తులైనారు.

# నాట్యకళ ఓ శక్తివంతమైన వారసత్వ సంపద

నాట్యం ఓ విశ్వ భాష. ప్రపంచ ప్రజలను ఏకం చేయగల శక్తివంతమైన సాంస్కృతిక సాధనం. నాట్యాన్ని మెచ్చని నరులుండరు. నాట్యం చేయడానికి వేదికను ఎక్కడం లేదా నాట్యాన్ని వీక్షించడానికి కళాభిమానిగా ప్రేక్షకుల్లో ఉంటూ కళను ఆస్వదించడం తరుచుగా చేస్తున్నాం. ఒక మహాద్భుత అనుభూతిని, ప్రేరణను, అమితానందాన్ని అందిస్తున్నది నాట్య కళ. వివిధ ప్రాంతాల, దేశాల ప్రజలు వేరు వేరు నాట్య రూపాలను ప్రోత్సహిస్తున్నారు లేదా ప్రచారం చేస్తూ ప్రదర్శనలు ఇస్తున్నారు. నాట్య కళ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏట 29 ఏప్రిల్ రోజున విశ్వవ్యాప్తంగా "అంతర్జాతీయ నాట్య దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ డాన్స్ డే"ను యునెస్కోతో కలిసి ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా 1982 నుంచి నిర్వహించడమ ఆనవాయితీగా మారింది. ప్రపంచ ప్రఖ్యాత నాట్య కళాకారులు జీన్స్ జార్జెస్ నవ్వేరీ జన్మదినం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.స్వయం ప్రకటనకు నిలువెత్తు నిదర్శనం నాట్యం మాత్రమే. దాదాపు 9,000 ఏండ్ల క్రితమే ప్రారంభమైన నృత్య కళ నేడు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజల మన్నులు పొందుతున్నది. సాంస్కృతిక సరిహద్దులు చెరుపుతూ విశ్వవ్యాప్తం కావడం, వైవిధ్యభరితమైన మానవాళిని ఒకే వేదికపైకి తీసుకురావడం, కళాభిమానులకు మానసిక ప్రశాంతతను చేకూర్చడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన నాట్యకళ ఆనందాలు పంచుతూ దేహం, మనసు, హృదయం, ఆత్మలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. నాట్యం ద్వారా వ్యక్తిగత అభినయం, శరీర భాగాల సమన్వయం, భావోద్వేగాలను ఆకర్షణీయంగా వ్యక్తీకరించడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం జరుగుతుంది. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సువిశాల భారతంలో ఎన్నో శాస్త్రీయ, జానపద నాట్యాలు ప్రజాదరణను పొందాయి. భారత సంగీత అకాడమీ గుర్తించిన ఎనిమిది శాస్త్రీయ నృత్య కళల్లో భరతనాట్యం, కూచిపూడి, కథకుల, కథక్, ఒడిసి, మోహినీయాట్టం, మణిపురి, సత్రియాలు వస్తాయి. భారత దేశవ్యాప్తంగా 29 జానపద నాట్య కళారూపాలను గుర్తించినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో బహుళ ప్రచారం పొందిన జానపద నాట్యాల్లో విలాసిని, భామాకలాపం, వీర నాట్యం, డప్పు, తప్పెటగుళ్ళు, లంబాడి, థింసా, కోలాటం, పేరిణి, బుర్ర కథ, గుస్సాడి, చిందుల బాగోతం, బుట్ట బొమ్మలు, బోనాలు లాంటివి ఉన్నాయి. డిజిటల్ యుగంలో నాట్య కళను సజీవంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు చొరవను చూపాలి. నాట్యకళను యువతలో ప్రోత్సహించాలి. నాట్య కళాకారులను తగు రీతిలో గుర్తించడం, చిన్నారులకు నాట్య శిక్షణ ఇప్పించడం, నాట్య కళాశాలలను ఏర్పాటు చేయడం, నాట్య శిక్షణ ఇచ్చే గురువులను ప్రోత్సహించడం, నాట్య కళ పట్ల సమాజంలో చిన్న చూపును రూపుమాపడం లాంటి చర్యలు సత్వరమే తీసుకొని మన నాట్యకళా వారసత్వ సంపదను రాబోయే తరానికి అందించే ప్రయత్నాలు జరగాలి.



## ప్రజాసేవలో ఘనాపాఠీ...

నీతి, నిజాయతీలకు మారుపేరు, నిబద్ధతకు ప్రతిరూపం ఆయన. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన ప్రజా నాయకుడు. రాజకీయాల విలువలకు పెద్దపీట వేసి, ప్రజాపోరాటాల్లో పాల్గొన్న చైతన్యశాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ శాసనసభ్యుడు, గ్రంథాలయోద్యమ సారథి, రాష్ట్ర తొలి అధికార భాషా సంఘం అధ్యక్షుడు, బహుగ్రంథకర్త. పోరాట యోధుడు, ప్రజా సేవకుడు. ఆజన్మ బ్రహ్మచారి, అపర భీష్ముడు. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఖాదీ దుస్తులతో, చేతిలో ఖాదీ సంచితో నిరాడంబరంగా కనిపించే అజాత శత్రువు.ఆయన గురించి ఎంత రాసినా తక్కువే. ఆయనే ప్రజలు మెచ్చిన నేత...వావిలాల గోపాల కృష్ణయ్య. వావిలాల గోపాలకృష్ణయ్య (సెప్టెంబరు 17, 1906 - ఏప్రిల్ 29, 2003) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుడు, పద్మ భూషణ పురస్కార గ్రహీత. కళా ప్రపూర్ణ బిరుదు గ్రహీత. 1906 సెప్టెంబరు 17న గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో వావిలాల నరసింహం, పేరిందేవి దంపతులకు నాలుగో సంతానంగా జన్మించారు. పలనాడు పుల్లరి సత్యాగ్రహంలో గార్లపాటి హనుమంతరావు తదితర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యుడిగా ఉంటూ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావల్సిందేనని పట్టుబట్టారు. 1925లోనే సత్తెనపల్లిలో 'శారదానిలయం' అనే గ్రంథాలయాన్ని, వావిలాల గోపాలకృష్ణయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ హయర్ స్టడీస్ అనే సంస్థని గుంటూరు అరండల్‌పేటలో ఏర్పాటు చేశారు. 1974 - 77 కాలంలో తెలుగు అధికారభాషా సంఘం అధ్యక్షునిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సివిక్ బోర్డు సభ్యుడిగా పనిచేసారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి, గెలుపొందారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం ఏర్పడటంతో ఆక్కడ పోటీ చేసి తొలి శాసన సభ్యుడిగా ప్రజలకు సేవలు అందించారు. 1952, 1955, 1962, 1972 ఎనికల్లో వరుసగా నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా గెలిచి 19 ఏళ్ల పాటు ప్రజా సేవలో నిలిచారు. ఆయన కృషి ఫలితంగానే శాతవాహన నూలు మిల్లు, ఫణిదం చేనేత సహకార సంఘం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటయ్యాయి. సమాజంలో అసమానతలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. మద్యపాన నిషేధ ఉద్యమ సంస్థ బాధ్యుడిగా, గ్రంథాలయ ఉద్యమ రథ సారధిగా, దళిత, గిరిజనోద్ధరణ ఉద్యమ నాయకుడిగా ఆయన ముందు నడిచారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలను అందుకున్నారు.ఏక సంథాగ్రాహి, తెలుగు ఆంగ్ల భాషలలో అనేక గ్రంథాలు రచించిన మేధావి. తెలుగులో నలభై అయిదు, ఆంగ్లంలో పదహారు పుస్తకాలు రచించారు. 1922లో 'శివాజీ', 1947లో మద్రాసు మంత్రివర్గమా ఎక్కడికి? 1951లో విశాలాంధ్రం, 1976-77లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం తదితర రచనలు చేశారు. పత్రికా విలేఖరిగా ప్రారంభించి ప్రజా సేవకే సర్వం త్యాగం చేసిన త్యాగశీలి, ధన్య జీవి గోపాలకృష్ణయ్య. సుదీర్ఘమైన ఆయన ప్రజా జీవిత ప్రస్థానంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 'విశాలాంధ్ర' ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం. అన్నిటికన్నా అతి ముఖ్యమైనది నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కోసం ఆయన చేసిన కృషి మరువ రానిది. నాటి ప్రధాని నెహ్రూ చేత ఆ ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేయించటంలో వావిలాల కృషి మరవ లేనిది. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' అనే సత్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం వీరిని 'పద్మ భూషణ్' బిరుదుతో సత్కరించింది.చివరి రోజులలో ఆనారోగ్యానికి గురై నిమ్స్‌లో కొంతకాలం వైద్యం చేయించుకొన్న ఆయన 2003 ఏప్రిల్ 29న మరణించారు. వావిలాల శత జయంతిని పురస్కరించుకొని 2006 సెప్టెంబర్ 14వ తేదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నాటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, నాటి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు, నాటి సహకార శాఖ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితరుల భాగస్వామ్యంతో సత్తెనపల్లి తాలుకా సెంటర్‌లో వావిలాల గోపాలకృష్ణయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు.

# వేదాంతు కాలేజా..? కోచింగ్ సెంటరా..?

ఏఐఎఫ్‌డిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటర్ అడ్మిషన్లు తీసుకుంటున్న "వేదాంతు" జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోనీ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హన్మకొండ జిల్లా ఇంటర్ మీడియాట్ అధికారి గోపాల్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రీ గార్లు మాట్లాడుతూ... హనుమకొండ నగరం నడి బోడ్డున ఎలాంటి అనుమతులు లేకుండా వేదాంతు లెర్నింగ్ సెంటర్ పేరుతో ప్రచారం చేస్తూ ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తూ వేదాంతుకు ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్ అనుమతులు వచ్చే అవకాశం లేకున్నా విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న వేదాంతు జూనియర్ కాలేజి పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని? ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి విద్యాశాఖను ప్రశ్నించారు. వేదాంతు లెర్నింగ్ సెంటర్ పేరుతో తప్పుడు ప్రచారంతో జూనియర్ కాలేజీ అడ్మిషన్లు తీసుకుంటున్న వేదాంతు యజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలని, నగరంలో అనుమతులు లేకుండా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను జూనియర్ ఇంటర్లో చేర్చుకుంటు పిఆర్వోలను పెట్టి అనుమతులు ఉన్నాయని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అడ్మిషన్ చేస్తూ నైపుణ్యం కలిగిన విద్యార్థులకు 90 శాతం వరకు ఫీజులో రాయితీ ఉంటుందని తప్పుడు ప్రచారం చేస్తూ బయటకు మాత్రం మాది జూనియర్ కాలేజ్ కాదు కోచింగ్ సెంటర్ అంటూ విద్యార్థి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వేదాంతు జూనియర్ కాలేజ్ కానప్పుడు పదో తరగతి పూర్తయిన విద్యార్థులను ఎందుకు చేర్చుకుంటున్నారని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి ప్రశ్నిస్తున్నారు. వేదాంతు జేఈఈ నీట్ కోచింగ్ పేరుతో ఇప్పటికే వరంగల్ జిల్లా వ్యాప్తంగా 50 కి పైగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు తీసుకున్నట్టు ప్రచారం జరుగుతుంది పిఆర్ఓలకు టార్గెట్ ఇస్తూ ప్రతి అడ్మిషన్ పై పర్సంటేజ్ లు ఇస్తూ జిల్లా వ్యాప్తంగా రంగంలోకి వేదాంతు జూనియర్ కాలేజ్ తన పిఆర్వోలను రంగంలోకి దింపింది కాలేజీ యజమాన్యం మాత్రం మాది అంత కోచింగ్ సెంటర్ అంటూ నీతి ముచ్చట్లు చెప్తున్నారు కోచింగ్ సెంటర్ అయితే ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ఎందుకు తీసుకుంటున్నారో సమాధానం చెప్పాలి గతంలో కూడా రాజస్థాన్ కోటా పేరుతో అడ్మిషన్లు తీసుకొని మాది కోచింగ్ సెంటర్ అని నీతి ముచ్చట్లు చెప్పినా ఒక్క కాలేజీ తీర ఎగ్జామ్స్ టైం కి అమ్మాయిలను ఒక కాలేజీ నుంచి అబ్బాయిలు నొక్క కాలేజీ నుంచి ఎగ్జామ్స్ రాయించిన పరిస్థితి హనుమకొండ నగరంలో కనిపిస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ కాంప్లెక్స్ లలో నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షలాది రూపాయలు వసూలు చేస్తుంటే, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన విద్యా అధికారులు, ఎందుకు స్పందించడం లేదని ప్రవేట్ కాలేజీలకు వత్తాసు పలుకుతున్నారని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న వేదాంతు జూనియర్ కాలేజీ జేఈఈ నీట్ లెర్నింగ్ కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులను కోచింగ్ సెంటర్ పేరుతో మోసం చేస్తున్న వేదాంతు యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి కాలేజ్ నీ సీజ్ చేయాలని తీసుకోవాలని గడ్డం నాగార్జున, మాస్ సావిత్రీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొలబోయిన రాజు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## కోతులు వీధి కుక్కల వల్ల మనుషుల ప్రాణాలకు పోయిన పట్టించుకోని

వరంగల్ జి డబ్ల్యు ఎం సి అధికారులు బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు



**వరంగల్, ఏప్రిల్ 28 జై భీమ్‌బీ**

వరంగల్ లో కోతుల వల్ల మనుషుల ప్రాణాల హాని జరుగుతుంది, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయిన వారు ఉన్నారు, పట్టించుకోని వరంగల్ జి డబ్ల్యూ ఎం సి అధికారులు, ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పెడ చెవి పెడుతున్న మున్సిపల్ అధికారులు, రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లా కడిపికొండ గ్రామంలో 65 సంవత్సరాల వృద్ధురాలిని, కోతులు చెయ్యి పై దాడి చేయగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స తీసుకోగా 8 కుట్లు పడినాయి కొత్తవాడలో ఒక బాలుడు పై కోతులు దాడి చేయక చేయికి గాయమై తల్లడిల్లుతున్న బాలుడు, మరియు వరంగల్ నగరంలో వీధి కుక్కల గురించి చెప్పనవసరం లేదు, కుక్కల వల్ల పసిపిల్లల ప్రాణాలు వదిలిన సందర్భాలు ఉన్నాయి, అయినా గాని మున్సిపల్ అధికారులకు పట్టింపు లేదు ఇకనైనా కోతులను మరియు కుక్కలను పట్టి వాటిని మనుషులు తిరగని దూర ప్రదేశాలకు తరలించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కు. బిఎస్పి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ జిల్లా నాయకులు. రాజేంద్రప్రసాద్ రాంబాబు తదితర నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## జీఏంపీఎస్ సభ్యత నమోదు చేయాలి

రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్



**ఐనవోలు:(జై భీమ్ న్యూస్)**


హనుమకొండ జిల్లా గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల మహాసభలు జిల్లా మహాసభలు రాష్ట్ర మహాసభలు నూతన కమిటీలు వేశారు.మండలానికి సంబంధించిన మండల ప్రధాన కార్యదర్శి నలబెట్టచిన్న రాజు యాదవ్ జీఏంపీఎస్ సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడారు.అధిక సంఖ్యలో కార్యక్రమాలు నిర్వహించి జీ ఏంపీఎస్ మండలం లో బలపడిందన్నారు.జిల్లా కమిటీ సభ్యులు అధ్యక్షులు కార్యదర్శులు నల్లబెట్ట చిన్న రాజును కొనియాడారు. ఈ కార్యక్రమంలో అయినవోలు మండలం సంబంధించిన సభ్యత్వాలు అత్యధికంగా చేయాలని రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ తెలియజేసినారు కావాటి బజ్జీలు మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కమిటీ మెంబర్ చిన్న రాజు యాదవ్ కు బాధ్యత తెలియపరిచినారు సభ్యత బుక్కులు అందచేశారు.

## ఊహించిన దానికంటే గొప్పగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ..

మండల కన్వీనర్ తంపుల మోహన్

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ఊహించిన దానికంటే కూడా గొప్పగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రోత్సవ సభ మండల కన్వీనర్ తంపుల మోహన్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తంపుల మోహన్ మాట్లాడారు..సభకు లక్షలాదిగా హాజరైన ప్రజలే కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పడానికి నిదర్శనంగా ఆయన నిశ్చయించుకున్నారన్నారు.బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ఐనవోలు మండల నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ఈ కార్యక్రమానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒకరికి పేరు పేరునా ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జిల్లా కౌఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, గడ్డం రఘువంశీ గౌడ్, కాటబోయిన అశోక్, చందు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు సంస్థాగత నిర్మాణం చేపట్టాలి

ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



పార్టీ సంస్థాగత నిర్మాణం పై సోమవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా, వరంగల్ జిల్లా లోని ఎం.ఎల్. ఏ లు, ఎం.ఎల్.సి.లు, ఎం.పిలు, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించే టిపిసీసీ నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులతో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేశారు. ఈ సమావేశానికి జిల్లా అబ్జర్వర్లుగా కే. వినయ్ రెడ్డి, మాక్సూద్ అహ్మద్ లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ముందుగా రాష్ట్ర జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ సందర్భంగా జిల్లా అబ్జర్వర్లు వారు మాట్లాడుతూ....పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని. తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈరోజు జిల్లా స్థాయి సమావేశంలో, గ్రామశాఖ, మండల, పట్టణ, బ్లాక్ స్థాయి కమిటీలకు సుమారు 5 గురి పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసే వారిని సూచించాలని, పార్టీ పదవులలో ఉండి పార్టీ కొరకు పనిచేయాలని, పని చేయలేనివారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు. హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణలు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో మీ అందరూ భాగస్వాములై ఈ ప్రక్రియ పూర్తి త్వరిత గతిన పూర్తి చేసి హన్మకొండ %డ% వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సీలు బస్వరాజు సారయ్య, , అమీర్ అలీ ఖాన్, ఎం.ఎల్.ఏ లు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే. ఆర్ నాగరాజు, మాజీ ఎంపిలు సిరిసిల్ల రాజయ్య, పసునూరి దయాకర్, రాష్ట్ర చైర్మన్లు డాక్టర్ రియాజ్, మరిన్ని రవీందర్ రావు, నాయకులు దొమ్మాటి సాంబయ్య, కూచన రవళి, నమిండ్ల శ్రీనివాస్, ప్రణవ్ బాబు, ఇనగాల వెంకట్రామిరెడ్డి, అజీజ్ ఖాన్, ధన్వంతి, బత్తిని శ్రీనివాస్ రావు, ఈ. వి శ్రీనివాస్ రావు, బొద్ది రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ, బ్లాక్ కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో నాణ్యత పరిశుభ్రతను పాటించాలి

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రతను పాటించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ(డిఆర్డిఓ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ లోని ఆహార పదార్థాలను పరిశీలించారు. క్యాంటీన్ నిర్వహకులతో మంత్రి మాట్లాడారు. అనంతరం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుచేసిన ప్రదేశం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం కాబట్టి మంచి ఆహారంతో పాటు పరిశుభ్రతను పాటిస్తూ ప్రత్యేకతను చాటాలన్నారు. అనంతరం ప్రయాణ ప్రాంగణంలో ఉన్న ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అధికారులు, ఆర్టీసీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సంస్థలతో పోటి పడండి

ఫార్మసీ విభాగ గత వైభవాన్ని కొనసాగించండి

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జాతీయ స్థాయి సంస్థలతో పోటి పడండి, ఫార్మసీ విభాగ గత వైభవాన్ని కొనసాగించండి అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల, తెలంగాణా రాష్ట్రం లో ప్రభుత్వ యూనివర్సిటీల క్యాటగిరిలో, హైదరాబాద్ మీడియా హౌస్ అద్వర్యంలో హెచ్ఎంటీవీ వారు శనివారం అందచేసిన టెక్నికల్ ఎద్యుకేటార్ అవార్డు %-% 2025 అవార్డు అందుకున్న సందర్భంగా కమిటీ హాల్ లో నేడు ఫార్మసీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. ప్రసాద్ అద్వర్యంలో కళాశాల బోధనా సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసిన నేపథ్యం లో కళాశాల బోధనా సిబ్బంది ని ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అబినందించారు. అకాడమిక్స్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ఒక-సారి కే హబ్ వినియోగం లోనికి రాగానే పరిశోధనల పై దృష్టి పెట్టాలని, మెరుగైన ర్యాంక్ కొరకు కృషి చేయాలనీ, విశ్రాంత, ప్రస్తుత అధ్యాపకులను అబినందించారు, ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య వై.నరసింహ రెడ్డి, ఆచార్య కృష్ణ వేణి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ షయెదా తో పాటు ఇతర బోధన సిబ్బంది పాల్గొనారు. పలువురు బోధన,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్ధులు హెచ్ఎంటీవీ అవార్డు అందుకున్నందుకు అబినందనలు తెలిపారు.

## భూధాన్ భూముల వ్యవహారంలో రంగంలోకి దిగిన ఈడీ

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



పాతబస్తీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో పలువురు ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులకు షాక్ తగిలింది. భూదాన్ భూముల వ్యవహారంలో సీనియర్ అధికారులపై సంచలన ఆరోపణలు వచ్చాయి. మహేశ్వరం మండలం నాగారంలో సర్వే నంలో భూదాన్ భూములను లే అవుట్ చేసి అమ్మిన వాళ్లపై ఈరోజు ఉదయం ఈడీ సోదాలు నిర్వహించింది. మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫానా, సుఖుర్ ఇళ్లపై ఈడీ సోదాలు చేపట్టింది. భూదాన్ భూముల వ్యవహారంపై ఇటీవల హైకోర్టు సీరియస్ అయిన విషయం తెలిసిందే.. ఆల్ ఇండియా సర్వీసెస్ తాజా మాజీ అధికారుల పాత్రపై హైకోర్టు మండిపడింది. ఉన్నతాధికారులకు పాత్రపై విచారణ జరిపించాలని హై కోర్టులో పిటిషన్ దాఖలైంది.. రెవెన్యూ అధికారుల సాయంతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి కుటుంబ సభ్యుల పేర్ల మీద భూములు బదలాయింపులు చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఈడీ, సీబీఐలకు హై కోర్టు నోటీసులు జారీ చేసింది. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. అధికారులకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపే అవకాశం ఉంది.

# దేశానికి రోల్ మోడల్‌గా భూభారతి చట్టం






**భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు. రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారత్ చట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా అందులోని అంశాలను గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు తమ తమ భూ సమస్యలకు సంబంధించి ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురాగా వాటికి భూభారతి చట్టం ద్వారా ఉన్న పరిష్కారం మార్గాలను ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్ తెలియజేశారు. రైతులు ఈ చట్టానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. పలువురు రైతులు ధరణి పోర్టల్ ద్వారా ఎదుర్కొన్న ఇబ్బందులు, భూ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా లభించనున్న పరిష్కారం గురించి సభా వేదిక వద్ద మంత్రుల సమక్షంలో వివరించారు. సభా ప్రారంభానికి ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. 2020లో వచ్చిన ధరణి చట్టానికి భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ధరణి విషయమై భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు వెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ఈనెల 30వ తేదీ నాటికి అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై రైతు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 20 లక్షల ఇళ్లను కట్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు అందిస్తుందన్నారు. తమది పేదల ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేదవాడి ప్రభుత్వము. సన్న బియ్యం మాదిరిగానే భూభారతి చట్టంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఎన్ని ఇబ్బందులు ఉన్నా చిత్తశుద్ధితో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందన్నారు. భూభారతి చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం..విశ్వాసమని అన్నారు. రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించి హక్కులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సన్న ధాన్యానికి బోనస్ డబ్బులను ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టు ను ప్రారంభించగా గత ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని, తమ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టులు పూర్తి చేస్తుందన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, రైతన్నలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పేద ప్రజల ఇళ్లల్లో సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు వచ్చిందన్నారు. వీటితోపాటు గ్రామాలలో మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా ఉండాలని ఉద్దేశంతోనే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతుకు భూమికి విడదీయని బంధం ఉంటుందన్నారు. రైతులకు అనేక సందర్భాలలో భూమి అండగా ఉంటుందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతోమంది మేధావులు, రైతులు, ఎన్నో వర్గాల అభిప్రాయాలు, ఆలోచనల మేరకు చేసినదే ఈ చట్టం అని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి విచారణ జరిపించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సబ్సిడీ రూ. 2.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు

**మచిలీపట్నం,ఏప్రిల్28(జై భీమ్ న్యూస్):**

గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రులు అన్నారు. ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోందన్నారు. పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటా యన్నారు. మచిలీపట్నంలో పోర్టు పనులను మంత్రులు కొల్లు రవీంద్ర , బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ స్థితిని మంత్రులకు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ క్రమంలో సోమవారం మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నాలుగు బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 40 శాతం పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని, మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నామని, సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని మంత్రి చెప్పుకొచ్చారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షించారు. మార్చి 2026 నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేయాలనే లక్ష్యంతో 2వ సారి కాలపరిమితి పొడిగింపు చేశాం. దాదాపు రూ.3500 కోట్లతో ఈ 9 ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల పురోగతిపై మేము ప్రతీ నెలా సమీక్షలు చేస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం. అది వచ్చే 45 రోజుల్లో వస్తోంది, వచ్చిన తర్వాత సీ మౌత్‌ను కూడా పూర్తి చేస్తాం' అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు.


## మరణించిన పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్‌లను అందజేసిన సీపీ



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన ఏ.ఎస్.ఐ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రమేష్ కుటుంబాలకు పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన 7లక్షల 89వేల 920 రూపాయల చొప్పున చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, ఎ. ఓ రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ



*****

In pursuance of the orders contained issued vide reference cited, the following Inspectors of Police of Warangal Police Commissionerate are transferred and posted to the places noted against each with immediate effect on administrative grounds.

| Sl. No. | Name of the Inspectors S/Smt./Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | L.Raghu | CCS, Warangal | SHO, Narsampet PS vice Sri D.Ramana Murthy, Inpsr transferred out. |
| 2 | D.Ramana Murthy | SHO, Narsampet PS | CCS, Warangal in the existing vacancy. |

The DCP, Crimes and ACP, Narsampet are requested to take necessary action accordingly and relieve the above Inspectors immediately with instructions to report at their new place of posting and intimate the date of relief and joining reports to this Office.

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఇద్దరు పోలీస్ ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. బదిలీ అయిన వారిలో ప్రస్తుతం సి.సి.ఎస్ ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న ఎల్. రఘు నర్సంపేట ఇన్స్ స్పెక్టర్ గా బదిలీ కాగా, అలాగే ప్రస్తుతం నర్సంపేట ఇన్ స్పెక్టర్ డి. రమణమూర్తి సి.సి.ఎస్ కు బదిలీ అయ్యారు.

## ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్యకు సన్మానం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల అద్వర్యంలో విశ్వవిద్యాలయ ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్యను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు, తోట రాజయ్య ఏప్రిల్ 30వ తేదిన ఉద్యోగ విరమణ కానున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ బి. ఎస్. ఎల్. సౌజన్య, డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ అసిం ఇక్బాల్, డాక్టర్ పద్మజ, డాక్టర్ మండవ నరసింహ రావు, డాక్టర్ బి. నాగరాజు, సహాయ రిజిస్ట్రార్ లు సరళాదేవి, శ్రీలతా దేవి, పర్యవేక్షకులు సురేష్ బాబు, సునీల్ కుమార్, ప్రతాప్ పాల్గొన్నారు.

## సీపీని కలిసిన వరల్డ్ పీస్ బాధ్యులు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఇంటర్నేషనల్ బాధ్యులు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం కమీషనరేట్ లోని వారి కార్యాలయంలో కలిసి సంస్థ చేపడుతున్న శాంతి కార్యక్రమాలను సీపీకి వివరించిగా మంచి కార్యక్రమాలు చేపడుతున్న సంస్థకు సహకారం అందిస్తామన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహిస్తున్న మన పండుగలు కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ బి సురేష్ లాల్,వ్యవస్థాపకులు మొహమ్మద్ సిరాజుద్దీన్, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,పీఆర్వో నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

## కుటుంబసమేతంగా వచ్చి పద్మభూషణ్ అవార్డు అందుకున్న సినీహీరో బాలకృష్ణ



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలుగు రాష్ట్రాల్లో ఏడుగురికి ఈ ఏడాది 'పద్మ' అవార్డులు దక్కాయి. వైద్య విభాగంలో దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డికి పద్మ విభూషణ్, సినీ రంగం నుంచి నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్, ప్రజా వ్యవహారాల విభాగంలో మందకృష్ణకు పద్మశ్రీ, విద్య, సాహిత్యం విభాగంలో కేఎల్ కృష్ణకు పద్మశ్రీ, కళారంగంలో మాడుగుల నాగఫణి శర్మకు పద్మశ్రీ, కళారంగంలో మిరియాల అప్పారావుకు పద్మశ్రీ, విద్య, సాహిత్యం విభాగంలో రాఘవేంద్రాచార్యకు పద్మశ్రీ పుర్కస్కారాలు అందుకున్నారు.

## ఈనెల 29 నుండి శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవములు

**గోడపత్రిక ఆవిష్కరించిన ఆలయ ఈఓ శేషు భారతి**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో ఈనెల 29 నుండి శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవములు నిర్వహిస్తున్నామని విలేకరుల సమావేశంలో బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఆలయ ఈఓ శేషు భారతి, ప్రధాన అర్చకులు శేషు ఆలయ సిబ్బంది విజయ్, శ్యామ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి మున్సిపాలిటీపైనా అవిశ్వాసం

**నేడు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్**

**బొబ్బిలి,ఏప్రిల్28(జై భీమ్ న్యూస్):**

వరుసగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను కైవస చేసుకుంటున్న కూటమి నేతలతు విజయనగరం జిల్లా బొబ్బిలి పురపాలక సంఘం పైనా కన్నేశారు. తాజాగా ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావుపై అవిశ్వాస తీర్మానం ఖరారైంది. మంగళవారం ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సమాచారం అందించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. బొబ్బిలి కౌన్సిల్‌కు మొత్తం 31 మంది సభ్యులు ఎన్నిక కాగా.. ఒకరు మృతి చెందారు. ప్రస్తుతం కొనసాగుతున్న 30 మంది సభ్యుల్లో 10 మంది తెదేపా, మిగిలిన 20 మంది వైకాపా కౌన్సిలర్లు ఉన్నారు. వైకాపా కౌన్సిలర్లలో 10 మంది ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఛైర్మన్ మురళీ కృష్ణారావుకు వ్యతిరేకంగా వీళ్లంతా ఓటింగ్‌కు సిద్ధమయ్యారు. వైకాపా అసమ్మతి వర్గం మద్దతుతో కూటమి సంఖ్యా బలం 20కి చేరింది. దీంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు కూటమి సిద్ధమైంది. ఈ నెల 2న జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌కు అవిశ్వాస తీర్మాన నోటీ-సు అందజేశారు. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక శిబిరాల నుంచి వైకాపా, కూటమి కౌన్సిలర్లు పురపాలక కార్యాలయానికి రానున్నారు.

## మరికొన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీ

**డిసిసిబి, డిసిఎంఎస్ ఛైర్మన్ల నియామకం**

**అమరావతి,ఏప్రిల్28(జై భీమ్ న్యూస్):**

ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. 10 జిల్లాలకు సహకార బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల (డీసీఎంఎస్) ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ (తెదేపా), విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా కోన తాతారావు (జనసే) నియమితులయ్యారు. డీసీసీబీ ఛైర్మన్లుగా నియమితులు అయిన వారిలో విజయనగరం - కిమిడి నాగార్జున (తెదేపా), గుంటూరు - మాకినేని మల్లికార్జునరావు (తెదేపా), కృష్ణా - నెట్టెం రఘురామ్ (తెదేపా), నెల్లూరు -ధనుంజయరెడ్డి (తెదేపా), చిత్తూరు - అమాస రాజశేఖర్‌రెడ్డి (తెదేపా), అనంతపురం - కేశవరెడ్డి (తెదేపా), కర్నూలు - డి.విష్ణువర్ధన్‌రెడ్డి (తెదేపా), కడప - బి.సూర్యనారాయణ రెడ్డి (తెదేపా) ఉన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్లుగా శ్రీకాకుళం - అవినాష్ చౌదరి (తెదేపా), విశాఖ - కొట్ని బాలాజీ (తెదేపా), విజయనగరం - గొంప కృష్ణ (తెదేపా), గుంటూరు - వడ్రాణం హరిబాబు (తెదేపా), కృష్ణా - బండి రామకృష్ణ (జనసేన), నెల్లూరు - గొనుగోడు నాగేశ్వరరావు (తెదేపా), చిత్తూరు - సుబ్రమణ్యం నాయుడు (తెదేపా), అనంతపురం - నెట్టెం వెంకటేశ్వర్లు (తెదేపా), కర్నూలు - జి.నాగేశ్వరయాదవ్ (తెదేపా) కడప - యర్రగుండ్ల. జయప్రకాశ్ (తెదేపా) ఉన్నారు.

# ఎల్కతుర్తి మండలంలో పిహెచ్సిల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండ డాక్టర్ ఏ. అప్పయ్య సోమవారం పిహెచ్సి ఎల్కతుర్తి, ఎల్కతుర్తి పీహెచ్సీ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ దామెర, కేశవాపూర్, బాహుపేట లను సందర్శించడం జరిగింది. సోమవారం ఏఎన్సి డే సందర్భంగా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్నటువంటి సేవలను పరిశీలించారు. పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణీలతో మాట్లాడి వారికి తగిన సూచనలు చేయడం జరిగింది. అలాగే పిహెచ్సి పరిధిలో నమోదైన గర్భిణీ స్త్రీల వివరాలు, హైరిస్క్ గర్భిణీ స్త్రీల వివరాలు, వారికి అందిస్తున్న ఫాలో అప్ సేవల గురించి తెలుసుకున్నారు. అలాగే పీహెచ్సీ పరిధిలో ఉన్నటువంటి బిపి,షుగర్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తగిన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. పిహెచ్సిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. అలాగే చింతలపల్లి లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను సందర్శించి ఈరోజు జరుగుతున్న భూ భారతి అవగాహన సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించి తగు సూచనలు అందించారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లలో 12 రకాల సేవలను ప్రజలకు అందించాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. బావుపెటలో ఇటీవల ప్రసవించిన గూడెం అపూర్వ కు ఫోన్ చేసి ఆమె ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. అలాగే ఆశ ఏఎన్ఎంలు అందించిన సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామస్థాయిలో మహిళా సమాఖ్యలు మరియు విహెచ్ఎండిలు నిర్వహించే సమయంలో ప్రజలకు వేసవి జాగ్రత్తల గురించి, సాధారణ ప్రసవాల వలన కలిగే మేలు గురించి , ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మొదటిసారి గర్భం దాల్చినటువంటి మహిళలు ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవ కోసం వెళ్లేలా ప్రోత్సహించాలని, 3,4వ చెకప్ లకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినప్పుడు గర్భిణీ స్త్రీలకు తోడుగా ఆశ వెళ్లాలన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లలో ఓఆర్ఎస్ ప్యాకెట్ ల లభ్యత ను పరిశీలించారుదామెర లో 220 , బాహుపేటలో 179 అలాగే కేశవాపూర్ లో 110 ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు జరుగుచున్న ప్రతిచోట ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అలాగే వారికి వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రజలు టిడి, ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ ల కోసం ఎల్కతుర్తి పీహెచ్ సి వరకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మినీ రిఫ్రిజిరేటర్ లో టిడి మరియు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలన్నారు. దామెరలో 245 బిపి,148 షుగర్,బావుపేట లో 179 బిపి,76 షుగర్,కేశవాపుర్ లో 118 బిపి,65 శుగర్ వ్యాధిగ్రస్తులకు సరైన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. దామెర పరిధిలో ఎన్సీడీ రీ స్క్రీనింగ్ పూర్తి చేయకపోవడంపై సిబ్బందిని మందలించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్, పల్లె దవాఖాన వైద్యాధికారులు డాక్టర్ అరవింద్, డాక్టర్ వాణికమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రవీందర్, సూపర్వైజర్ టి. రామచందర్, యాదమ్మ, విప్లవ కుమార్ హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు పరిపాలన 'లోపం'

మొదటి పేజీ తరువాయి

ఎక్కడా కనిపించడం లేదన్నారు. ప్రధానంగా శాంతిభద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ చూసినా అడ్డగోలుగా దాడులు నిర్వహించబడుతున్నాయని దానికి పూర్తి బాధ్యత కూటమి ప్రభుత్వాన్ని దేనన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మినహాయిస్తే ఏ ఒక్క నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయడం లేదని తెలంగాణ ప్రజలు పూర్తిగా చీదరించుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ నియోజకవర్గాలలో కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, సామాన్య ప్రజలు చిత్రవధకు గురవడాన్ని వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోనికి చేరిన నాయకులు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను అవహేళనగా చూస్తూ కాంగ్రెస్ శాసనసభ్యులు ,మంత్రుల ప్రోద్బలంతో విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు సామాన్య ప్రజలను పట్టించుకునే స్థితిలో లేరన్నారు. రక్షణ వలయంలో జీవించాల్సిన సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడడాన్ని ప్రభుత్వం పట్టించుకోలేకపోతుందన్నారు. గత ప్రభుత్వంలో 92 లక్షల తెల్ల రేషన్ కార్డులు కొనసాగించబడగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని 30 లక్షలకు కుదించిందన్నారు. మహిళలను కోటేశ్వరాలులను చేస్తామని వరంగల్ సభలో ప్రమాణం చేసిన సీఎం రేవంత్ రెడ్డి 35 వేల కోట్ల రూపాయలను ఇందిరా గాంధీ మహిళా శక్తి ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని దానిని ఇప్పటివరకు కార్యరూపం దాల్చకుండా పక్కన పెట్టారన్నారు. హైదరాబాద్ ప్రాంతంలో హైడ్రా సంస్థ చేస్తున్న సేవలు మినహాయిస్తే మిగతావన్నీ నామమాత్రంగానే కొనసాగుతున్నాయన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా మందగిల్లిందన్నారు. భూకబ్జాదారులకు రక్షణ వలయంగా పోలీస్ అధికారులు దగ్గరుండి భద్రత కల్పిస్తుండడాన్ని ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుందన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి భూకబ్జాదారులను అణిచివేస్తామని ఉక్కు పాదం మోపుదామని కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో ఏ పోలీస్ స్టేషన్లో చూసిన భూకబ్జాదారులదే పైచేయిగా మారిపోయి సామాన్య ప్రజలను రాక్షసుల కన్నా ఎక్కువగా పీక్కతింటూ భూకబ్జాలలో ఆరితేరిన వారై అక్రమాస్తులలో కోట్ల రూపాయల సంపాదించుకుంటూ శాసనసభ్యులను మంత్రుల పేర్లను నేరుగా అక్రమ కబ్జాలలో వాడుకుంటున్నారని రాష్ట్రమంతా భయంకరమైన ప్రచారదుమారం జరుగుతుందన్నారు. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలతో తెలంగాణ మేధావులకు, నిరుద్యోగులకు విద్యార్థులకు ప్రభుత్వంపై పూర్తి నమ్మకం సన్నగిల్లిందన్నారు. మొదటి సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు 1 లక్ష 58 వేల కోట్ల రూపాయలలో అత్యధిక శాతం పాత కాంట్రాక్ట్ టెండర్ పనులలో పెండింగ్ బిల్స్ కి కేటాయించినట్లుగా అప్పుల లెక్కల ఆధారాలు వెల్లడిస్తున్నాయన్నారు. ఇక మంత్రుల పరిస్థితి ఐతే చెప్పనవసరమైన పనిలేదన్నారు. ప్రభుత్వ సొమ్మును దుబారాగా ఖర్చు చేయడంలో తెలంగాణ మంత్రులు దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారన్నారు. గాలి మోటార్లలో తిరుగుతూ పరిపాలన అందిస్తున్న నాయకులు తెలంగాణ మంత్రులుగా ముద్ర పడుతుందన్నారు. హెలికాప్టర్లలోసీఎం స్థాయి వ్యక్తి తిరుగుతున్నాడు అంటే దానికి అర్థం ఉంటుంది కానీ మంత్రులు కూడా అదే పనిగా విమానాలలో ప్రయాణిస్తూ పరిపాలన చేస్తామంటే ప్రజాసొమ్ము దుర్వినియోగానికి పెద్ద పీట వేస్తారా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఆరోగ్యశాఖలో ఉద్యోగాలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. భారతదేశ వ్యాప్తంగా భద్రత కరువై ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంటే తెలుగు రాష్ట్రాలలో పరిపాలన పేర్ల మీద ప్రజలను నయవంచనకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ప్రణాళికలకు స్వయంగా మంత్రులు శాసనసభ్యులే అవలంబించలేకపోవడం చిత్ర విచిత్రంగా ఉందన్నారు. రాష్ట్ర పాలనంత సీఎం ఒక్కడే కొనసాగిస్తే నాయకులు ,మంత్రులు దేనికోసంన్నారు. ఇకనైనా ప్రజా ఆగ్రహానికి గురికాకూడదని రాజకీయ పాలనలో నటించడం మానేసి ప్రజాసేవలో ప్రజారక్షణలో ముందుకు సాగండని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి.... ప్రజాసేవకు మధ్య ఆకాశానికి భూమికున్నంత తేడా ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం పూర్తిగా నశించిపోయిందని కేవలం కాంట్రాక్టర్ల రూపంలో కొనసాగే అభివృద్ధి పనులే ముందుకు సాగించబడుతూ టెండర్ల రూపంలో అవినీతి మాయన్నీ కొనసాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలను కూటమి ప్రభుత్వం కుట్ర నుండి భగవంతుడే కాపాడాలని కోరినారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనీటిని కూటమి ప్రభుత్వం పత్రాల రూపంలో చూపిస్తుందేతప్ప కార్యాచరణ అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందన్నారు. మతాలను రెచ్చగొట్టడం ప్రజల ప్రాణాలు తీయడం మినహా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజా సేవకు బానిసలంలా పనిచేస్తామని హామీ ఇచ్చిన తెలుగు రాష్ట్రాల నాయకులు సీఎం రేవంత్ రెడ్డి మినహాయిస్తే 99శాతం రాజకీయ నాయకులు సినీ పరిశ్రమ కళాకారుల కన్నా ఎక్కువగా నటిస్తున్నారని విమర్శలు గుర్తించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలారా ఇరు రాష్ట్రా ప్రభుత్వాలు సహాయం చేస్తాయనీ ఆశలు మర్చిపోయి స్వతహాగా ఎదగండని పిలుపునిచ్చారు.

# ధాన్య కొనుగోళ్లు చేపట్టండి


**కొనుగోలు కేంద్రాల్లో పేరుకుంటున్న ధాన్యం**

**నిజామాబాద్,ఏప్రిల్28(జై భీమ్ న్యూస్):**

సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరగక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి రైతులు తమ ధాన్యంతో పడిగాపులు కాస్తున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అకాల వర్షాలు వారిని ఆందోళనకు గురిచేస్తోంది. లారీ కాంట్రాక్టర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో అన్నదాతలు పండించిన బంగారం కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయింది. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ధాన్యం రాశులు కళ్లెదుటే క్షీణిస్తుంటే రైతుల గుండెలు మాత్రం ఆందోళనతో కొట్టుకుంటున్నాయి. దీనికి కారణం లారీల కొరత.. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలతో నిండిపోయాయి. ధాన్యం తరలింపునకు వినియోగించాల్సిన లారీలను నల్ల మట్టి, ఇసుక వంటి ఇతర వ్యాపారాలకు మళ్లిస్తుండటంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాన్ని, నష్టాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు. ఒక్కో గింజను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఎన్నో కష్టనష్టాలకోర్చి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతం. సమయానికి ధాన్యం తరలింపు జరగకపోవడంతో నాణ్యత తగ్గిపోతోంది. మరోవైపు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులు వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసింది బాగానే ఉంది. కానీ, ధాన్యం తరలింపునకు సరైన వ్యవస్థ లేకపోతే ఈ కేంద్రాలు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయి..? లారీ కాంట్రాక్టర్ల స్వార్థపూరిత చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే, రైతుల కష్టాలు ఇలాగే కొనసాగుతాయి. ఇప్పటి-కై-నా అధికారులు స్పందించి, తక్షణమే లారీలను అందుబాటు-లోకి తెచ్చి ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటు-న్నారు. లేదంటే, పండించిన పంట కళ్లెదుటే మట్టిపాలై, వారి జీవితాలు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఉంది.

# వన్డే క్రికెట్‌లో ఒక్క సెంచరీ చేయని దిగ్గజాలు..

ప్రపంచంలోని ఏ క్రికెటర్ అయినా వన్డే ఇంటర్నేషనల్ కెరీర్‌లో సెంచరీ సాధించాలని కోరుకుంటారు. క్రికెట్‌లోని మూడు ఫార్మాట్‌లలోనూ తన సెంచరీతోపాటు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాలనేది ప్రతి బ్యాట్స్‌మన్ కల. ముఖ్యంగా వన్డే ఫార్మాట్ చాలా మంది క్రికెటర్లకు ఇష్టమైనదిగా మారుతుంది. క్రికెట్ చరిత్రలో తమ మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయని నలుగురు దిగ్గజ క్రికెటర్లు ఉన్నారు. ఈ జాబితాలో ఉన్న క్రికెటర్ల పేర్లు తెలిస్తే మీరు కచ్చితంగా ఆశ్చర్యపోతారు. 1. మిస్బా-ఉల్-హక్: పాకిస్తాన్ మాజీ కెప్టెన్ మిస్బా-ఉల్-హక్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా సాధించలేదు. పాకిస్తాన్ తరపున 162 వన్డేలు ఆడిన మిస్బా-ఉల్-హక్ 43.40 సగటుతో 5122 పరుగులు చేశాడు. మిస్బా ఉల్ హక్ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో 42 అర్ధ సెంచరీలు సాధించాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో సెంచరీ చేయకుండానే అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.



2. మైఖేల్ వాఘన్: ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాఘన్ 86 వన్డేలు ఆడాడు. అందులో అతను 27.15 సగటుతో 1982 పరుగులు చేశాడు. వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో మైఖేల్ వాఘన్ అత్యుత్తమ స్కోరు 90 పరుగులు. మైఖేల్ వాఘన్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా లేకుండానే రిటైర్మెంట్ చేశాడు. 3. దినేష్ కార్తీక్: భారత మాజీ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ దినేష్ కార్తీక్ 94 వన్డే మ్యాచ్‌లు ఆడి 30.21 సగటుతో 1752 పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో దినేష్ కార్తీక్ అత్యుత్తమ స్కోరు 79 పరుగులు. దినేష్ కార్తీక్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేదని తెలిస్తే అభిమానులు ఆశ్చర్యపోతారు. 4. ఇయాన్ బోథమ్: ఇంగ్లీష్ క్రికెటర్ ఇయాన్ బోథమ్ పేరు ప్రపంచంలోని గొప్ప ఆల్ రౌండర్లలో ఒకటిగా పేరుగాంచింది. ఇయాన్ బోథమ్ 116 వన్డే మ్యాచ్‌లు ఆడి 23.22 సగటుతో 2113 పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఇయాన్ బోథమ్ అత్యుత్తమ స్కోరు 79 పరుగులు. ఇయాన్ బోథమ్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు.

## ఫిలిప్పినో ఉత్సవంలోకి దూసుకుపోయిన వాహనం..

వాంకూవర్‌లో శనివారం రాత్రి ఒక ఫిలిప్పినో సమాజం ఉత్సవంలో జనంమీదికి ఒక వ్యక్తి తన వాహనంతో దూసుకుపోయిన ప్రమాదంలో కనీసం తొమ్మిది మంది వ్యక్తులు మరణించారని కెనడా పోలీసులు ఆదివారం 'ఎక్స్' పోస్ట్‌లో వెల్లడించారు. తాము దుర్ఘటన స్థలంలో 30 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశామని, అతను తమకు 'పరిచయమే' అని పోలీసులు తెలిపారు. అనుమానితుని మొదట జనం వెంటపడి పట్టుకున్నారు. ఈ ఘటనలో కొందరు గాయపడ్డారు. 'ఈ సమయంలో ఈ ఘటన ఉగ్ర చర్య కాదని మాకు నమ్మకం' అని వాంకూవర్ పోలీసులు 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈస్ట్ 41వ అవెన్యూ, ఫ్రేజర్ స్ట్రీట్ సమీపంలో శనివారం రాత్రి 8 తరువాత ఈ దుర్ఘటన సంభవించింది. ఫిలిప్పినో హీరో ఒకరి ఉత్సవం లాపులాపు డే బ్లాక్ పార్టీ ఆ ప్రదేశంలో జరుగుతోంది. 'వాంకూవర్‌లో శనివారం రాత్రి లాపులాపు ఉత్సవంలో భయానక ఘటన జరిగిందని విని దిగ్భ్రాంతి చెందాను' అని కెనడా ప్రధాని మార్క్ కార్నీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. వాంకూవర్ మేయర్ కెన్ సిమ్, బ్రిటిష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఎబీ కూడా 'ఎక్స్'లో ఇటువంటి అభిప్రాయాలే వ్యక్తం చేశారు. కెనడా ఫెడరల్ ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. బ్రిటిష్ కొలంబియాలో అతిపెద్ద వలసదారుల బృందాల్లో ఒకటైన ఫిలిప్పినో కెనడియన్ సమాజం సాంస్కృతిక సేవలకు గుర్తింపుగా ప్రావిన్స్ ప్రభుత్వం ఏప్రిల్ 27ను లాపులాపు డేగా 2023లో ప్రకటించింది.

## భారత్ పై అణుబాంబులతో విరుచుకుపడుతాము..

భారతదేశంపై అణుబాంబులతో విరుచుకుపడుతామని పాకిస్థాన్ హెచ్చరించింది. ఆదివారం పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ భారత్‌పై ఇక బహిరంగ అణ్వాయుధ ప్రతీకార దాడికి దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న 130 అణ్వాయుధ వ్యవస్థలను మహరించినట్లు వీటికి తోడుగా ఘోరి, షహీన్, గజ్నవి వంటి క్షిపణులను సిద్ధం చేశామని, ఇక భారతదేశం దారికి రాకపోతే వీటిని ప్రయోగించి తీరుతామని ఆయన హెచ్చరించారు. పాకిస్థాన్‌కు భారతదేశం నీటి సరఫరా నిలిపివేసి చూస్తే ఇక పరిస్థితి ఎంత తీవ్రస్థాయికి వెళ్లుతుందో తాము చెప్పలేమని అన్నారు. ఇక కాబోయే చర్యలు తమ దేశ సైనిక వర్గాలు చూసుకుంటాయి. తమ వద్ద ఉన్న ఆయధాలకు తిరుగులేదు, ఇక ప్రత్యేకించి అణుబాంబుల గురించి చెప్పాల్సిన పనిలేదని మంత్రి వివరించారు. భారత్‌పై ఇక తమది పూర్తి స్థాయి యుద్ధం అని ప్రకటించారు. ఈ మంత్రి ప్రకటన పలువిధాలుగా కలవరం లేవనెత్తింది. తమ దేశంలో పలు చోట్ల అత్యంత వ్యూహాత్మకంగా అణ్వాయుధాలను నిలిపి ఉంచినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతలంపై వైమానిక యానం నిషేధాన్ని అమలు చేస్తే అది భారత్‌కు పిడుగుపాటు అవుతుందని, వెంటనే భారత్‌కు చెందిన పలు వైమానిక సంస్థలు కుప్పకూలుతాయి. ఇండియన్ ఎయిర్‌లైన్స్ పతనం కేవలం భారత ప్రభుత్వ చేతల్లో ఉందని తెలిపారు. తాము అణ్వాయుధాలను కేవలం ప్రదర్శనలకు సిద్ధం చేసుకోలేదని , వీటికి పనిచెప్పే క్షణం ఇప్పటికీ వచ్చిందని వ్యాఖ్యానించారు. బెదిరిస్తే బెదిరిపోం, రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఏరిపారేస్తామని తెలిపారు. తమ అణ్వాయుధ శక్తి పాటవం గురించి భారత్‌కు సరియైన అవగావహన లేదన్నారు. భారతదేశంపైకి తమ ఆయుధాలు ఏ దిక్కు నుంచి ఎప్పుడు ఏ విధంగా వచ్చిపడుతాయనేది ఎవరికి తెలియదని తెలిపారు. ఇక్కడి ఖండాంతర భీకర క్షిపణుల గురిని పూర్తిగా భారత్ వైపు నిలిపివుంచామని ,ఇక ట్రిగ్గర్ నొక్కడమే తరువాయి అని, విధ్వంసానికి బాధ్యులు ఎవరు? అనేది తరువాత తెలుసుకుని ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడుల సాకుతో పాకిస్థాన్‌కు ఏకపక్షంగా నదీ జలాల పంపిణీ నిలిపివేస్తారా? గగనతల రాకపోకలకు వీలు కల్పించకుండా ఉంటారా? వీసాల రద్దుకు దిగుతారా? దీని వల్ల నష్టం ఎవరికి తెలుసా? అని ప్రశ్నించారు.



## ఢిల్లీపై విజయం.. అగ్రస్థానానికి బెంగళూరు



ఐపీఎల్ 18లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం సాధించింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బెంగళూరు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ దిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (41), చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (34) రాణించగా, ఓపెనర్ అభిషేక్ పోరెల్ (28), ఫాఫ్ డుప్లెసిస్ (22), అక్షర్ పటేల్ (15) పరుగులు మాత్రమే చేశారు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3, హేజిల్‌వుడ్ 2, యశ్ దయాళ్, కృనాల్ పాండ్య చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. జాకబ్ బెతేల్ 12, వన్‌డౌన్ వచ్చిన పడిక్కల్ 0, రజత్ పాటిదార్ 6 స్వల్ప స్కోర్‌కే పెవిలియన్‌కు చేరారు. కృనాల్ పాండ్య (73.. 47 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), విరాట్ కోహ్లీ (51.. 47 బంతుల్లో 4 ఫోర్లు) అర్ధశతకాలతో చెలరేగారు. దీంతో ఆర్‌సిబి 18.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ రెండు వికెట్లు తీశాడు.

## భారత్ ఆల్‌రౌండ్ షో ముక్కోణపు వన్డే సిరీసలో బోణీ

కొలంబో: ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన భారత మహిళలు ముక్కోణపు వన్డే టోర్నీలో ఘనమైన బోణీ కొట్టారు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లతో శ్రీలంకను చిత్తు చేశారు. అంతర్జాతీయ అరంగేట్రం చేసిన తెలుగు స్పిన్నర్ శ్రీచరణి (2/26) రెండు వికెట్లతో సత్తా చాటింది. వర్షం వల్ల ఈ మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించారు. టాస్ కోల్పోయి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 38.1 ఓవర్లలో 147 పరుగులకు కుప్పకూలింది. హాసినీ పెరీరా (30), కవిషా దిల్హారి (25), అనుష్క సంజీవని (22) ఫర్వాలేదనిపించారు. స్నేహ్ రాణా మూడు, దీప్తి శర్మ రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో టాపార్డర్ విజృంభించడంతో భారత్ కేవలం 29.4 ఓవర్లలో 149/1 స్కోరు చేసి సునాయాసంగా నెగ్గింది. ఓపెనర్లు ప్రతికా రావల్ (50 నాటౌట్), మంధాన (43), హర్లీన్ డియోల్ (48 నాటౌట్) రాణించారు. ప్రతిక 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. భారత్ తదుపరి మ్యాచ్‌లో మంగళవారం దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. స్వల్ప స్కోరు ఛేదనలో ఓపెనర్లు ప్రతిక, మంధాన అద్భుత ఆరంభం ఇచ్చారు. ఏడో వన్డే మాత్రమే ఆడుతున్న ప్రతిక రెండు కీలకమైన భాగస్వామ్యాలు నెలకొల్పింది. మంధానాతో కలిసి తొలి వికెట్‌కు 54, అనంతరం హర్లీన్ డియోల్‌తో కలిసి రెండో వికెట్‌కు అభేద్యంగా 95 రన్స్ జత చేసింది. ఈక్రమంలో వన్డేలలో వరుసగా నాలుగో హాఫ్ సెంచరీని ప్రతిక నమోదు చేసింది. బౌలర్లు భళా: అంతకుముందు భారత స్పిన్నర్ల ధాటికి శ్రీలంక బ్యాటర్లు పరుగులు చేయడం కష్టమైంది. వన్డే అరంగేట్రం చేసిన పేసర్ కశ్వీ గౌతమ్ వికెట్ సాధించకపోయినా పొదుపైన బౌలింగ్‌తో ఆకట్టుకుంది. భారీ వర్షంతో మ్యాచ్ మూడు గంటలు ఆలస్యంగా ప్రారంభం కాగా..పిచ్‌పై తేమను సద్వినియోగం చేసుకున్న భారత బౌలర్లు ప్రత్యర్థిని పరుగులు చేయకుండా నిరోధించారు.





## ముంబై అరుదైన రికార్డు.. ఐపిఎల్‌లోనే తొలి జట్టుగా..

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఐదుసార్లు ట్రోఫీ విజేత నిలిచిన ఈ జట్టును ఎదురుకోవాలంటే.. ప్రత్యర్థు కాస్త భయపడాల్సిందే. అలాంటి ముంబై జట్టు ఈ సీజన్ ఆరంభంలో తడబడింది. ఆడిన ఐదు మ్యాచుల్లో కేవలం ఒక మ్యాచ్‌లోనే విజయం సాధించింది. దీంతో ముంబై ఈసారి ప్లేఆఫ్స్‌కి వెళ్లడం కష్టమే అని అంతా అనుకున్నారు. కానీ, ఊహించని విధంగా ముంబై తిరిగి ఫామ్‌లోకి వచ్చిన ఆ తర్వాతి ఐదు మ్యాచ్‌లలో వరుసగా అన్నింటిలో విజయం సాధించి తమకు తామే సాటి అని నిరూపించుకుంది. ఆదివారం లక్నోపై సాధించిన విజయంతో ముంబై ఇండియన్స్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. లక్నోపై గెలుపు ఈ సీజన్‌లో ముంబైకి వరుసగా ఐదో విజయం మాత్రమే కాకుండా.. మొత్తం ఐపిఎల్ చరిత్రలో 150వ విజయం. దీంతో ఐపిఎల్‌లోనే అత్యధిక మ్యాచ్‌లలో విజయం సాధించిన జట్టుగా రికార్డు సృష్టించింది. ముంబై తర్వాతి స్థానంలో 140 మ్యాచ్‌లతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఉంది. ఆ తర్వాత స్థానాల్లో కోల్‌కతా నైట్ రైడర్స్(134), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(129), ఢిల్లీ క్యాపిటల్స్(112) ఉన్నాయి.

## ఐపిఎల్ లో కోహ్లీ సరికొత్త రికార్డు..

ఐపిఎల్ చరిత్రలో కింగ్ కోహ్లీ సరికొత్త రికార్డు సృష్టించింది. నిన్న రాత్రి ఢిల్లీ జట్టుతో జరిగిన మ్యాచ్ లో కోహ్లీ అర్ధ శతకంతో రాణించాడు. దీంతో ఈ సీజన్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్ మెన్ గా కోహ్లీ నిలిచాడు. ఇప్పటివరకు ఆడిన పది మ్యాచ్ ల్లో కోహ్లీ 443 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే ఐపిఎల్ లో అరుదైన ఘనత సాధించాడు. వరుసగా 11 ఐపిఎల్ సీజన్లలో 400కు పైగా స్కోరు చేసిన ఒకే ఒక్క ప్లేయర్ గా రికార్డు నెలకొల్పాడు. ఓ సీజన్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు కూడా కోహ్లీ(973) పేరిటే ఉంది. కాగా, ఆర్సీబీ జట్టు కూడా ఈ సీజన్ తో వరుస విజయాలతో ఊహించని విధంగా చెలరేగుతోంది. ఇప్పటివరకు ఒక ఐపిఎల్ ట్రోఫీ కూడా గెలవని భాద ఆ జట్టును వెంటాడుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈసారి మాత్రం కప్పు మనదే అన్నట్లు ఆర్సీబీ.. ప్రత్యర్థులపై విరుచుకుపడుతోంది. ఆడిన 10 మ్యాచ్ లో ఏడు గెలిచి అగ్రస్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆర్సిబి.. ఐపిఎల్ చరిత్రలో సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకుంది. ప్రత్యర్థుల సొంత గడ్డపై వరుసగా 6 మ్యాచ్ ల్లో విజయం సాధించిన ఒకే ఒక జట్టుగా ఆర్సిబి నిలిచింది. మ్యాచ్ విషయానికి వస్తే.. ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో బెంగళూరు విజయం సాధించింది. ఢిల్లీ నిర్ధేశించి 164 పరుగుల లక్షాన్ని కేవలం 4 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. విరాట్ కోహ్లీ(51), కృనాల్ పాండ్య(73)లు అర్ధ శతకాలతో రాణించారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ దిగిన ఢిల్లీ.. భువనేశ్వర్ కుమార్(3/33) బౌలింగ్ ధాటికి విలవిల్లాడింది. భువికి తోడు హజిల్‌వుడ్ సయితం(2/36) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నాస్టనికి 163 పరుగులు చేసింది. కెఎల్ రాహుల్(41), స్టబ్స్(34)లు మాత్రమే రాణించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా



# 'మనల్ని ఎవడ్రా ఆపేది'

హైదరాబాద్ లో ఘనంగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ తో నాని హిట్ 3 ప్రమోషన్లను క్లైమాక్స్ కు తెచ్చేశాడు. ఆషామాషీగా ఎవరినో తీసుకొస్తే దీని రేంజ్ కు తగ్గట్టు ఉండదని భావించి ఏకంగా రాజమౌళినే ముఖ్యఅతిథిగా వచ్చేలా చేసుకున్నాడు. ఇద్దరి మధ్య ఈగ టైం నుంచి బాండింగ్ మొదలైన సంగతి తెలిసిందే. దాని తర్వాత ఈ కాంబో మళ్ళీ సాధ్యం కానప్పటికీ నాని అంటే జక్కన్నకు ప్రత్యేక మక్కువ ఎప్పుడూ ఉంటుంది. ఈ కారణంగానే మజ్నులో ఒక చిన్న సన్నివేశంలో గెస్టుగా నిజ జీవిత పాత్రను పోషించడం అభిమానులు మర్చిపోలేరు. అందుకే నానికి జక్కన్న ఎప్పుడు వచ్చినా అంత ఆనందం కలుగుతుంది. మరోసారి ఈ వేదిక సాక్షిగా నాని హిట్ 3 మీద తన నమ్మకాన్ని బహిర్గత పరుచుకున్నాడు. తన మాటల్లోనే క్లుప్తంగా చూద్దాం. "నా వెనుక రాజమౌళి ఉన్నారు. ముందు మీరున్నారు. కడుపులో తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రసాదముంది. మే 1 థియేటర్లలో మీకు బెస్ట్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వడం ఖాయం. ఇక్కడ అనొచ్చో లేదో తెలియదు కానీ పవన్ కళ్యాణ్ గారి మాటల్లో చెప్పాలంటే మనల్ని ఎవడ్రా ఆపేది. కొత్త సినిమాలు రిలీజైనప్పుడు రాజమౌళి ఫ్యామిలీ ప్రీమియర్లకు వెళ్లి పంచుకునే అభిప్రాయాన్ని ఈసారి హిట్ 3 కోసం ఎదురు చూస్తున్నా. దాని కోసం ఏదైనా ప్రయాణం ప్లాన్ చేసుకుంటే జక్కన్న పాస్ పోర్ట్ లాక్కోవడానికి కూడా రెడీ" ప్రసంగాన్ని కొనసాగిస్తూ "హిట్ 3 లో థాంక్స్ చెప్పుకోవాల్సిన కొందరు ప్రత్యేకమైన వ్యక్తులు ఉన్నారు. కానీ వాళ్ళ గురించి సక్సెస్ మీట్ లో మాత్రమే మాట్లాడగలను. కోర్ట్ నచ్చకపోతే హిట్ 3 చూడొద్దని చెప్పా. నా జడ్జ్ మెంట్ నిజమయ్యింది. ఇప్పుడు ప్యారడైజ్ వేరే నిర్మాత కాబట్టి తాకట్టు పెట్టలేను కానీ ఎస్ఎస్ఎంబి 29 అందామంటే ఎవరూ పట్టించుకోరు.

# హిట్ దర్శకుడికి నాగార్జున గ్రీన్ సిగ్నల్ ?

టాలీవుడ్ క్రైమ్ జానర్ లో తనదైన ముద్ర చూపించిన దర్శకుడు శైలేష్ కొలను. హిట్ 1 తక్కువ బడ్జెట్ తో విజయం సాధించి, హిట్ 2 కి అడివి శేష్ లాంటి క్రేజీ హీరో తోడై, ఇప్పుడు హిట్ 3కి ఏకంగా నానినే హీరోగా మారే దాకా దీని రేంజ్ అంతకంతా పెరుగుతూ పోయింది. శైలేష్ సినిమాటిక్ యునివర్స్ పేరుతో త్వరలోనే వీళ్లందరినీ కలిపేలా అవెంజర్స్ తరహా మూవీ ప్లానింగ్ లో ఉన్నాడు శైలేష్ కొలను. అయితే దీనికి చాలా టైం పడుతుంది కాబట్టి ఈలోగా వేరే ప్రాజెక్టుని ఓకే చేసుకునే పనిలో పడ్డాడు. ప్రస్తుతం నాని, శ్రీనిధి శెట్టి ప్రమోషన్లలో బిజీగా ఉండగా శైలేష్ హిట్ 3 చివరి దశ పనులు, ఫైనల్ కరెక్షన్లలో మునిగి తేలుతున్నాడు.ఇదిలా ఉండగా నాగార్జునకు శైలేష్ కొలను ఒక స్టోరీ చెప్పినట్టు లేటెస్ట్ అప్డేట్. ఇంకా అధికారికంగా తెలియలేదు కానీ ఒక రౌండ్ చర్చలైతే జరిగాయట. కుబేర, కూలి క్యామియోల తర్వాత నాగార్జున ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. తమిళ దర్శకులతో అనుకున్న ఒకటి రెండు ప్యాన్ ఇండియా మూవీస్ ని పెండింగ్ లో ఉంచారు. అయితే శైలేష్ చెప్పిన స్టోరీ లైన్ బాగా నచ్చడంతో ఫుల్ వెర్షన్ డెవలప్ చేసుకుని రమ్మని అడిగారట. సీనియర్ స్టార్లను హ్యాండిల్ చేయడంలో తడబడిన శైలేష్ కొలను వెంకటేష్ కు సైంధవ్ రూపంలో ఫ్లాప్ ఇచ్చాడు. అందుకే ఈ టాలెంటెడ్ డాక్టర్ కి హిట్ 3 సక్సెస్ చాలా కీలకం. హిట్ 3 ఫలితం కూడా నాగ్ కాంబో కార్యరూపం దాల్చడానికి దోహదం చేయొచ్చు. నా సామిరంగా తర్వాత నాగార్జున దర్శనం జరగలేదు. ఈ ఏడాది రెండుసార్లు కనిపించబోతున్నప్పటికీ అవి స్పెషల్ రోల్స్ కావడంతో సోలోగా నాగ్ ని చూడాలని అభిమనులు ఎదురు చూస్తున్నారు. శైలేష్ ఆయనకు చెప్పిన కథ క్రైమ్ జానరేనట.





# ఇడికి లేఖ రాసిన మహేశ్‌బాబు..

టాలీవుడ్ హీరో మహేశ్‌బాబుకి కొద్ది రోజుల క్రితం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. సురానా గ్రూప్, సాయి సూర్య డెవెలపర్స్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించిన మహేశ్ ఎంత పారితోషికం తీసుకున్నారు? దాని చెల్లింపులు ఎలా చేశారు? అనే విషయంలో ఇడి నోటీసులు ఇచ్చింది. ఈ సోమవారం విచారణకు రావాలని నోటీసులలో పేర్కొంది. అయితే మహేశ్‌బాబు షూటింగ్‌లో బిజీగా ఉన్న కారణంగా విచారణకు హాజరు కాలేనని.. మరో తేదీని కేటాయించాలని ఇడిని కోరారు. కాగా, మహేశ్‌బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. భారీ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఎస్ఎస్ఎంబి29' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. కొద్ది రోజుల క్రితమే ఒడిశాలో ఈ సినిమా ఒక షెడ్యూల్ షూటింగ్‌ని పూర్తి చేసుకుంది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇవ్వడంతో మహేశ్ తన కుటుంబంతో కలిసి విదేశాలకు హాలిడేకి వెళ్లి తిరిగి వచ్చారు. ప్రస్తుతం ఈ సినిమా మరో షెడ్యూల్ షూటింగ్ జరుగుతోంది.

# తుస్సుమన్న కామెడీ క్లాసిక్ రీ రిలీజ్



34 ఏళ్ళ క్రితం 1994లో విడుదలైన సినిమా అందాజ్ అప్నా అప్నా. భారీ బ్లాక్ బస్టర్ కాదు కానీ ఉన్నంతలో హిట్ ముద్ర వేసుకుని క్షేమంగా బయట పడింది. మైనే ప్యార్ కియా, దిల్ లాంటి లవ్ స్టోరీస్ చూసిన కళ్ళతో అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్ జంట కామెడీని అప్పటి ఆడియన్స్ అంతగా రిసీవ్ చేసుకోలేకపోయారు. అందుకే 5 కోట్ల 40 లక్షల వసూళ్లతో సోసో అనిపించుకుంది అయితే తర్వాత దీనికి కల్ట్ ముద్ర దక్కింది. హోమ్ వీడియో వచ్చాక క్యాసెట్లు, డివిడిలు, యూట్యూబ్, ఓటిటిలో చూసిన జనం కడుపుబ్బా ఎంజాయ్ చేశారు. క్లాసిక్ స్టేటస్ వచ్చేసింది. దీంతో రీ రిలీజ్ చేస్తే బ్రహ్మాండమైన ఆదరణ దక్కుతుందనుకున్నారు. మొన్న శుక్రవారం మళ్ళీ విడుదలైన అందాజ్ అప్నా అప్నా వసూళ్లు తీసికట్టుగా ఉన్నాయి. మొదటిరోజు కేవలం 25 లక్షలు రాగా రెండో రోజు 30 లక్షలతో ఎదురీదుతోంది. నిర్మాణ సంస్థ చాలా ఖర్చు పెట్టి 4కె తో పాటు డాల్బీ సౌండ్ జత చేయించింది. మూడు నెలల ముందు నుంచే ప్రమోషన్లు చేశారు. సల్మాన్, అమీర్ ఇద్దరూ ప్రత్యేకమైన బైట్స్ ఇచ్చారు. దీంతో సహజంగానే జనం ఎగబడతారనుకుంటే థియేటర్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇవాళ మహా అయితే ఇంకో పాతిక లక్షలు వస్తే గొప్పనేలా ఉంది. అది కూడా ముంబై లాంటి నగరాల్లో బుకింగ్స్ పర్వాలేదు కాబట్టి ఈ మాత్రం నెంబర్లు కనిపిస్తున్నాయి. చూస్తుంటే సీనియర్ స్టార్ల ఇమేజ్ రీ రిలీజుల విషయంలో ఏమంత పని చేయడం లేదు కాబోలు. సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ ఇద్దరూ డిజాస్టర్లలో ఉన్నారు. షారుఖ్ ఖాన్ ఒకపక్క రెండు బ్లాక్ బస్టర్లు ఇస్తే వీళ్ళేమో వరస ఫ్లాపులతో ఉసురూమనిపించారు.

# ఎన్నో బాయ్ ఫ్రెండ్ అంటారు

లెజెండరీ నటుడు కమల్ హాసన్ కూతురు అనే గుర్తింపుతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినప్పటికీ.. కొన్నేళ్లకే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించింది శృతి హాసన్. కెరీర్ ఆరంభంలో ఒడుదొడుకులు ఎదుర్కొన్న ఆమె.. ఆ తర్వాత బాగానే నిలదొక్కుకుంది. సౌత్ ఇండియన్ టాప్ హీరోయిన్లలో ఒకరిగా ఎదిగింది. శృతి సినిమాల పరంగానే కాక వ్యక్తిగత విషయాలతోనూ తరచుగా వార్తల్లో నిలుస్తుంటుంది. ఆమె జీవితంలో ఇప్పటికే రెండు విఫల ప్రేమగాథలున్నాయి. గతంలో మైకేల్ కోర్సాలే అనే యూకే నటుడు, మ్యుజీషియన్‌తో ఆమె కొన్నేళ్లు రిలేషన్‌షిప్‌లో ఉంది.తర్వాత అతడి నుంచి విడిపోయి కొన్నేళ్లు సింగిల్‌గా ఉన్న శృతి.. తర్వాత శాంతను అనే విజువల్ ఆర్టిస్ట్‌తో కొంతకాలం ప్రేమలో ఉంది. ప్రస్తుతం అతడి నుంచి కూడా విడిపోయి సింగిల్ స్టేటస్‌లోకి వచ్చేసింది. ఐతే తన లవ్ లైఫ్ గురించి జనాలు మాట్లాడుకునే తీరు, అడిగే విధానం తననెంతో బాధిస్తుందని శ్రుతి హాసన్ తెలిపింది. "ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఫెయిల్యూర్ లవ్ స్టోరీలు ఉంటాయి. మాజీ భాగస్వామి వల్ల మనం ఎన్నో విషయాలు నేర్చుకుంటాం. నాక్కూడా బ్రేకప్ స్టోరీలు ఉన్నాయి. బ్రేకప్ అయ్యాక దాని గురించి నేను ఎక్కువ ఆలోచించను. ఐతే నా లవ్ స్టోరీలను ఉద్దేశించి జనం మాట్లాడే తీరు చిత్రంగా ఉంటుంది. 'ఇతను ఎన్నో బాయ్ ఫ్రెండ్' అని అడుగుతుంటారు. వాళ్లకు అర్థం కాని విషయం ఏంటంటే.. వాళ్లకు అది ఒక నంబర్ మాత్రమే. కానీ నా సంగతి వేరు. నేను కోరుకున్న ప్రేమను పొందడంలో నేను అన్నిసార్లు ఫెయిలయ్యానని అర్థం. అది నన్ను బాధ పెడుతుంది. నేనూ మనిషినే కదా. ఇది ఎందుకు అర్థం చేసుకోరు.



# రాజమౌళి రాజముద్ర ఎప్పుడు పడుతుంది



ఎస్ఎస్ఎంబి 29 షూటింగ్ మొదలై నెలలు గడిచి రెండు షెడ్యూల్స్ అయిపోయినా ఇప్పటిదాకా ఒక్క అప్డేట్ లేకపోవడం మహేష్ అభిమానులను డిస్ట్రబ్ చేస్తోంది. కనీసం పూజా కార్యక్రమాల వీడియో అయినా రిలీజ్ చేయాల్సిందని ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. జక్కన్న ఎంత జాగ్రత్తగా ఉన్నాడంటే కనీసం సెల్ ఫోన్లలో తీసిన ఫోటో సైతం బయటికి రాలేదు. ఆ రోజు పూజకు హాజరైన వాళ్లకు తప్ప బయట ప్రపంచానికి ఆ తతంగం ఎలా జరిగిందో ఎవరికీ తెలియదు. ఈ నేపథ్యంలో హిట్ 3 ది థర్డ్ కేస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రాజమౌళి మహేష్ మూవీ గురించి ఏమైనా మాట్లాడతాడానే ఆశలు ఫాన్స్ లో ఉన్నాయి.అయితే ఒక్కటి స్పష్టంగా గుర్తు పెట్టుకోవాలి. రాజమౌళి వస్తోంది నాని ఈవెంట్ కి. ఎట్టి పరిస్థితుల్లో వేరే టాపిక్ మీదకు డైవర్ట్ అవ్వడానికి ససేమిరా ఒప్పుకోరు. యాంకర్ ఒత్తిడి చేసినా, ఫ్యాన్స్ గోల చేసినా ఎలాంటి రియాక్షన్ ఉండదు. ఒక నవ్వు నవ్వేసి టైం వచ్చినప్పుడు చెబుతానని తప్పించుకుంటారు తప్పించి ఎలాంటి అప్డేట్ ఇవ్వరు. సో హిట్ 3 వేడుకను ఆ కోణంలో చూడకుండా నాని వైపు నుంచి మాత్రం ఎంజాయ్ చేయాలి. త్వరలో ఆఫ్రికా వెళ్ళబోతున్న ఎస్ఎస్ఎంబి 29 టీమ్ ప్రస్తుతం వీసా ఫార్మాలిటీస్ పూర్తి చేసుకునే పనిలో ఉంది. అక్కడో నెల నుంచి రెండు నెలల మధ్య చిత్రీకరణ ఉంటుందని యూనిట్ టాక్. మే 31 కృష్ణగారి పుట్టినరోజు రాబోతున్న సందర్భంగా ఆ రోజు ఏమైనా అనౌన్స్ మెంట్ వచ్చే అవకాశం లేకపోలేదు. చిన్న టీజర్ సిద్ధమవుతోందని అంటున్నారు కానీ రాజమౌళి రాజముద్ర పడితే తప్ప అది బయటికి రాదు. లేదంటే ఏదైనా పోస్టర్ తో సర్దుకోవాల్సి రావొచ్చు.

# మరోసారి చిరుకు జోడీగా నయనతార..!

మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు.

